ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రు.	న.పై.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతిక	...		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం : 50 సంచిక 51

బుధవారం 22-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్.ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1, 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1.



"కొన్ని వేలకోట్ల డాలర్ల సహాయంతో సరితూగే కెనెడీసుహృద్భావంలభ్యం"

అమెరికా అధ్యక్షునితో 70 నిమిషాలు చర్చించినపిమ్మట కృష్ణమాచారి ప్రకటన

భారత్ సమస్యలను అవగాహన చేసుకున్నట్లు వివరణ

వాషింగ్టన్, మే 21 :

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీతో తన మంతనాలు సఫలమైనట్లేనని, అట్లాగే అమెరికాకు, ఇతర దేశాలకు తనయాత్రకూడా ఫలప్రదమైనట్లేనని భారతరక్షణ ఆర్థిక సంయోజనశాఖ మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విశదం చేశారు.

శ్రీ కెనెడితో శ్రీ కృష్ణమాచారి 70 నిమిషాలసేపు మంతనాలు జరిపారు. ఆ తర్వాత పత్రికా విలేఖరులతో గోష్ఠి జరుపుతూ, మాపట్ల అధ్యక్షునికి ఎంతో ఆదరము, సౌహార్దమువున్నాయి. ఇది కొన్నివేలకోట్ల డాలర్ లనహాయం కంటే విలువైన విషయం. నైతికంగా మాకు ఇందువల్ల ఎంతో ఉద్దీప్తి కలుగుతున్నది'' అని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

శ్రీ కెనెడీతో తాను జరిపిన మంతనాలను గురించి మాట్లాడుతూ, మేము సాధారణ విషయాలనుగురించి మాట్లాడాము. ఆయన మన్ను తమ సౌహార్దపూర్వక సందేశాన్ని వెంట బెట్టుకు పొమ్మన్నారు. ఇందువల్ల మాకు ఈ దేశంలో బలవత్తరులైన మిత్రులు వున్నట్లు తేటతెల్లం అవుతున్నది. ఇప్పుడు మేము అన్నిటిపట్లాను ధైర్యంగా ఎదుర్కొనగలము అని ఆయన వివరించారు.

అమెరికా అధ్యక్షునితో శ్రీ కృష్ణమాచారి జరిపిన మంతనాలలో భారతదేశం తరఫున భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, రాయబారి శ్రీ బి. కె. నెహ్రూలు గూడా పాల్గొన్నారు. అమెరికా తరఫున అమెరికా విదేశాంగశాఖ ఉపకార్యదర్శి శ్రీ సిలస్ బాల్బుట్, అమెరికా జాతీయ భద్రతామండలి కౌన్సిల్ హౌస్ ప్రతినిధిగా పనిచేస్తున్న శ్రీ రాబర్ట్ కోమర్ లు పాల్గొన్నారు.

ఈ మంతనాలు పూర్తి అయిన తర్వాత అవి ఎంత సే హపూర్వకంగా జరిగినాయో చెప్పడానికో అన్నట్లు, శ్రీ కెనెడీ ఫోటోగ్రాఫర్లను పిలిచి తాను శ్రీ కృష్ణమాచారి పక్కన నిలబడి తన్ను అయన్ను అట్లా ఫోటో తీయవలసిందని కోరారు.

శ్రీ కెనెడీతో తన మంతనాలు ఎంతో స్నేహపూర్వకంగాను, ప్రయోజనకరంగాను కొనసాగినట్లు, ఆ అనంతరం శ్రీ కృష్ణమాచారి వెల్లడిచేశారు. ఇప్పుడు ఈ మంతనాల మూలంగా తన దౌత్యం ఇంకోమట్టు ప్రయోజనకరమైన మెట్టుపైకి పోయిందన్నారు. తమ మధ్య శ్రీ కెనెడీ మధ్య ఉభయదేశాలకు సంబంధించిన అనేక విషయాల పై ఒప్పందం కుదిరిందని, ఇక ఇప్పుడు అమెరికా ప్రతినిధులు భారతదేశం వచ్చి, భారత ప్రతినిధులు అమెరికాకువచ్చి ఈ మంతనాలను కొనగించవలసి వుంటుందని అన్నారు.

భారతదేశానికి కావలసిన పరికరాలను గురించి నగదు మొత్తాలనుగురించి తాను శ్రీ కెనెడితో చర్చించలేదని శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు. చైనా దురాక్రమణ వల్ల భారతదేశం ఎదుర్కొనవలసి వచ్చిన సమస్యలు ఏమిటో నేను అమెరికా అధ్యక్షునికి వివరించి చెప్పాను. ఈ చైనా సమస్య అల్పకాలికమైన, దీర్ఘకాలికమైన లక్షణాలు కల్గింది. అల్పకాలిక లక్షణాలు భారతదేశానికి మాత్రమే అనుపర్తించేది దీర్ఘకాలికమైన లక్షణాలు అఖిల భారతఉపఖండానికి సంబంధించినది అన్నారు.

భారతదేశం ఆశించిన దానికి ఇక్కడ లభించిన సహకారానికిపున్న లేదావల్ల మీకుఅసంతృప్తి కల్గగలేదా అని ఒక విలేఖరి అడగ్గా శ్రీ కృష్ణమాచారి ఇట్లా అన్నారు :

''నేను హిందువును. నాకు ఆశ అంటూ లేదు. అందువల్ల నిరాశగూడా లేదు.''

నేను వెళ్లిన తర్వాత ఇంకా కొనసాగవలసి వున్న మంతనాలను భారత రాయబారి సాగిస్తారు. ఈ సమాలోచనలు ఇట్లా కొనసాగుతూ నేవుంటాయి. మధ్యేమధ్యే మేము వస్తూ వుంటాము అన్నారు.

భారతదేశం అన్ని సమస్యలను గురించి తాను శ్రీ కెనెడికి విన్నవించుకున్నానని, భారతదేశం స్వయంగా చేసుకోగల పనులను గూర్చి, బయటినపోయిం ఆవసరాలను గూర్చి గూడా వివరించానని శ్రీ టి.టి.కె. అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: 'శ్రీ కెనెడి మాకు కూర్చిన మిత్రుడని తేటతెల్లమైంది. సమస్యలేమిటో ఆయనకు బాగా తెలుసు. నేను చెప్పగల్గినంత వరకు అధ్యక్షుడుమాయందు అర్థంచేసుకున్నారు. నాకు తృప్తికల్గింది. నేను ఆయన్ను చూచాను. ఎంతో ఆశతో మాదేశం పోతున్నాను.''

ఇతరదేశాలలో శ్రీ కృష్ణమాచారి జరిపిన మంతనాలనుగూర్చి గూడా విలేఖరులు ఈనందర్భంలో ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు సమాధానంఇస్తూ శ్రీ కృష్ణమాచారి ఇట్లా అన్నారు. ఇతరదేశాలలో మేము చెప్పినదానిని గ్రహించడం ఒక్కటే విషయంకాదు, మాకు సహాయంచేయడం వారికివున్న తాహతును గూడా గుర్తించాలి, నేను ఆస్ట్రేలియా, కెనెడాలు వెళ్లాను, ఉత్సాహంతో వచ్చాను. నాకు నిరాశకల్గలేదు. అయితే ఆ దేశాలశక్తి, తాహతు నేరు అమెరికా శక్తి, ఆ మెరికా తాహతు అనేయమైనవి.''

అమెరికా రక్షణమంత్రితో టి. టి. కె. చర్చలు

సహాయంపై నిర్ణయం జరగలేదని స్టేట్ శాఖ ప్రకటన

వాషింగ్టన్, మే 20: భారత రక్షణ, ఆర్థికవ్యవహారాల సమన్వయ శాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేటిఉదయం అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్నమరాను కలుసుకొని వారితో భారత్ కు అమెరికా ఆయుధసహాయం గురించి సంప్రతించారు.

ప్రారంభంలో శ్రీ కృష్ణమాచారి శ్రీ కెనెడి జాతీయ రక్షణ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు శ్రీ జార్జి బుండీని కలుసుకొన్నారు.

ఈరోజు రాత్రి వారు శ్రీ కెనెడీని కలుసుకొంటారు.

నిన్న భారత విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి, శ్రీ ఎం. జె. దేశాయ్, శ్రీ హారిమన్, శ్రీ బాల్బుట్ లతో చర్చలు జరిపారు.

గత కొద్దిరోజుల్లో శ్రీ కృష్ణమాచారి వాషింగ్టన్ లో జరిపిన చర్చలు ఆ మెరికా ఆయుధసహాయానికి సంబంధించిన అనేక విషయాలపై జరిగినట్లు అమెరికా దేశీయాంగ శాఖ ప్రతినిధి శ్రీ జోసెఫ్ రీడ్ నేడు వెల్లడిచేశారు. చర్చలు యింకా కొనసాగుతున్నాయని వారు తెల్పారు. ఇంతవరకు ఎటువంటి నిర్ణయానికి రాలేదనికూడా వారు తెల్పారు.

పడవ ప్రమాదం

30 మంది మరణం

ఢాకా, మే 21 : వ్యాళ్ల ఉదయం భద్రేశ్వర్ సమీపంలో పడవమునిగి, అందులో ప్రయాణంచేస్తున్న 45 మందిలోను 30 మంది నీళ్ల పాలైనట్లు ఇక్కడికి చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఈ సంగతి తెలిసిన వెంటనే భారక్‌పూర్ సబ్-డివిజనల్ అధికారి ఆఫీసర్ ప్రమాదం జరిగినచోటికి వెళ్లారు. పడవవాళ్లు ఇద్దరిని అరెస్టు చేశారు.

మిగిలిన పడవవారు పారిపోయారు.

ఉప రాష్ట్రపతి జకీర్ హుస్సేన్: మహాబలిపురం సందర్శనం

మదరాసు, మే 21 : ఉపరాష్ట్రపతి డా, జకీర్ హుస్సేన్ యీ ఉదయం మహాబలిపురం వెళ్లి అక్కడ సముద్రపు ఒడ్డున వున్న టూరిస్ట్ కేంద్రాన్ని దర్శించారు.

వల్లవుల కాలంనాటి శిల్పాలను చూస్తూ ఆయన దాదాపు గంటన్నరసేపు గడిపారు

మహాబలిపురంలోని శిల్పశాలలను గూడ చూచారు.

టూరిస్టు విశ్రాంతి గృహంవద్ద తేనీరు సేవించి మద్రాసుకు తిరిగివచ్చారు.

సిరాజుద్దీన్ వ్యవహారం

ఉన్నతోద్యోగులపై కేసులు

న్యూఢిల్లీ, మే 20 : సిరాజుద్దీన్ వ్యవహారంలో ప్రత్యేక పోలీసుశాఖ భారతప్రభుత్వ ఉన్నతోద్యోగులు 5 గురిపై లంచాలు తీసుకొన్ననేరాన్ని ఆరోపించి వారిపై కేసులను పెట్టింది. వారిలో ఇద్దరు గనులు, ఇంధన మంత్రిత్వశాఖకు, ఇద్దరు రాబడివసూళ్లశాఖకు, ఒకరు రైల్వేశాఖకు చెందినవారు. ఈఉన్నతోద్యోగుల ఇళ్లను పరిశోధించారు.

సిరాజుద్దీన్‌సంస్థ తాలూకు పుస్తకాలను సోదా చేస్తూవుండగా పోలీసులకు ఈ అయిదుగురి పేర్లు కంటబడ్డాయని భావిస్తున్నారు. దర్యాప్తు ఇంకా సాగుతున్నది.

మీరు రక్షణ బాండ్లను కొంటే మీ ధనం భారతదేశానికి అక్కరకొస్తుంది

ఐదుకోట్ల డాలర్లు: తృతీయ ప్రణాళికకు జపాన్ సహాయం

ఇంకా ఎక్కువ రాబట్టడానికి టోకియోతో ఢిల్లీ ఉత్తరప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, మే 21 : భారత దేశం తృతీయప్రణాళిక నిర్వహణకుగాను జపాను 5 కోట్ల డాలర్ల ఋణాన్ని సమకూర్చగలదని, వచ్చేనెలలో జరిగే ఋణదాతల సమావేశంలో ఈ విషయమై ఒక ప్రకటన చేయగలదని తెలుస్తున్నది.

అయితే భారతప్రభుత్వం మాత్రం జపాను ఇంతకన్నా ఎక్కువ సహాయం చేయగలశక్తిని కల్గివున్నదని భావిస్తున్నది. అరదు వల్ల ఈ సహాయ మొత్తాన్ని పంచవలసిందిగా జపానులో భారతప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది.

ఈ 5 కోట్ల డాలర్ల సహాయంతోనే 2 కోట్ల 50 లక్షలు దుర్గాపూర్ మిశ్రమ ఉక్కు కర్మాగారం నిమిత్తం విదేశీయాగిరవాలిత్తక్కిన మొత్తాన్ని జపానులో యంత్రాలను కొనడంకోసం భారత్‌కు ఇవ్వాలని జపాను అనుకుంటున్నది.

ఈ యంత్రాలలో బట్టలమిల్లులయంత్రాలు ప్రధానమైనవి.

జపాను ఎగుమతి దిగుమతి బ్యాంకు ఈ ఋణ వ్యవహారాలను నిర్వహిస్తుంది. ఋణం మొత్తం ఖరారు కాగానే, ఈ నిర్వహణ వ్యవహారాలకు గూర్చి భారత్‌తో ఈ బ్యాంకు మంతనాలకు దిగుతుంది. (నాఫెన్)

టర్కీలో ప్రభుత్వంపై తిరుగుబాటు విఫలం

సైన్యంలో ఒక వర్గంవారి విద్రోహంవల్ల దేశంలో కల్లోలం: కొన్నిచోట్ల పోరు

అంకారా, మే 21 :

టర్కీ జాతీయ శాసనసభ, రక్షణశాఖ భవనాల సమీపాన నేటి తెల్లవారుజామున తిరుగుబాటు సైనిక దళాలకు, ప్రభుత్వ దళాలకు మధ్య పోరాటం కొనసాగుతున్నది.

తలత్ అరెస్టు

అంకారా, మే 21 : అర్ధరాత్రివేళ టర్కీ ప్రభుత్వం మీద తిరుగుబాటు నడిపిన మాజీకర్నల్ తలత్ ఐదెమీర్ నేటి ఉదయం 6 గంటలకు (స్థానిక కాలమానంప్రకారం) ఇక్కడ యుద్ధ అకాడిమీ వద్ద అరెస్టు చేయబడినట్లు ప్రకటన విలువడింది.

ఐదెమీర్ మరొక గంటకు అరెస్టు అవుతారనగా జెట్ విమానాలు యుద్ధ అకాడమీ పరిసరాలలో బాంబులువేశాయి. ఆ ప్రాంతం నుంచి ఆయన తిరుగుబాటు నడిపించారు.

పరిస్థితి పూర్తిగా ప్రభుత్వం అదుపులోకి వచ్చిందని తెల్పుతూ సాయుధబలాల ప్రధానాధికారి ఒక ప్రకటన చేశారు.

ప్రభుత్వ సైనిక దళాలకు, తిరుగుబాటు దళాలకు మధ్య చెదురుగా జరుగుతున్న కాల్పుల నిల్పివేయాయనీ, ఈ కాల్పులలో పదవురు మరణించారనీ తెలుస్తోంది.

తిరుగుబాటు సైనికదళాలకు మాజీ కర్నల్ తలత్ ఐదెమీర్ నాయకత్వం వహిస్తున్నారని తెలియవచ్చింది పోరాటంలో ఎంతమంది గాయపడ్డారో ఇంకా తెలియలేదు.

అంకారా రేడియోకేంద్రం గత రాత్రి మూడుసార్లు చేతులు మారింది. కాని ఈ రెండువారుజామున అది మళ్లీ ప్రభుత్వదళాల ఆధీనంలో వచ్చింది.

ఇన్‌టాన్‌బుల్ రేడియో కేంద్రంకూడా ప్రభుత్వ అధీనంలోనే ఉన్నది. ఆ భవనాన్ని స్వాధీనం చేసుకొనేందుకు తిరుగుబాటుదారులు ప్రయత్నించగా కాల్పులు జరిగాయి.

అంకారాలో రేడియో కేంద్రం ఎదురుగా మూడు ట్యాంకులను సిద్ధంగా ఉంచారు. కర్నల్ ఐదెమీర్ దళాలు అర్ధరాత్రి అనంతరం 50 నిమిషాలపాటు ఆ భవనాన్ని ఆక్రమించిన సందర్భంలో ఈట్యాంకులను అక్కడకు తీసుకరావటం జరిగింది.

కర్నల్ ఐదెమీర్ రేడియో ద్వారా రెండు ప్రకటనలుచేస్తూ టర్కీ నిర్మాత అతాతుర్క్ ఆదర్శాలకు ప్రస్తుత ప్రభుత్వం దూరమైందని ఆరోపించారు.

రేడియోకేంద్రం, ట్రాన్స్ మిటింగ్ కేంద్రంకూడా ఒకటికి రెండుసార్లు చేతులు మారినట్లు తెలుస్తోంది. రాత్రి గం. 2-25 లకు తిరుగుబాటుదారుల ప్రకటన ఒకటి ప్రసారమైంది. అయితే ఆ తరువాత మళ్లీ రేడియోకేంద్రం ప్రభుత్వం అధీనంలోకి వచ్చింది. సైనికదళాలు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాయనీ కర్నల్ ఐదెమీర్ దళాల విజయం సాధించవేదనీ పేర్కొంటూ ప్రకటన వెలువడింది.

నగరవీధులలో సైనికులు గస్తీ తిరుగుతున్నారు. వచ్చిపోయే కార్లనుఆపి, తనిఖీ చేస్తున్నారు. ప్రభుత్వ ఉత్తరులపై వైమానిక బలానికివెందిన జెట్ విమానాలు నగరం మీదుగా గస్తీ తిరుగుతున్నాయి. తమ దళాలు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాయని తెల్పుతూ ప్రథమసేన కమాండర్ ఇన్‌టాన్‌బుల్ రేడియో కేంద్రంనుంచి ఒక ప్రకటన చేశారు.

సైన్యంకోసం చిన్నరకం రవాణా విమానాలు

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కర్మాగారంలో నిర్మాణం

న్యూఢిల్లీ, మే 21

బెంగుళూరులోని హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీవారు కెనెడియన్ ఓటర్ విమానం నమూనాలో చిన్నరకం రవాణా విమానాలను నిర్మిస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఈ విమానంలో వచ్చే సౌలభ్యం ఏమిటంటే, ఇది పైకి ఎగరడానికి ఆట్టే దూరం పడనక్కరలేదు. ఒక 200 గజాలలో, అంతకుంటే పనడిస్తే పైకిలేచే వీలుకల్గుతుంది.

గస్తీచర్యలకు, సరఫరాల చేరవేతకు, ప్రయాణాలకుగూడా ఈ కొత్తవిమానం ఉపయోగపడుతుంది. అయితే ఇందులో ఆర్గురుకన్నా ఎక్కువమంది ప్రయాణం చేయడానికి అవకాశంలేదు.

ఈ విమానం పిస్టన్‌ఇంజన్ పద్ధతిని నిర్మించబడుతున్నది. ఇప్పుడు నమూనా నిర్మాణపు దశలోవుంది. అయితే అసలు విమానం తయారయ్యేటప్పటికి ఇంకా కొన్ని నెలలు పట్టవచ్చు.

కాన్పూర్‌లో తయారవుతున్న ఎవ్-748 రకం విమానాలు డకోటాల స్థానంలో ఉపయోగిస్తాయి. అయితే సైన్యంలో చిన్నరకం రవాణా విమానాల అవసరం అధికం అవుతున్నదని అందుకోసమే ఈ విమానం నిర్మింపబడుతున్నది. (నాఫెన్)

పాక్ ఆర్థికమంత్రి షోయబ్‌కు అస్వస్థత

రావల్పిండి, మే 20 : పాకిస్థాన్ ఆర్థిక మంత్రి శ్రీ మహమ్మద్ షోయబ్‌కు గుండెనొప్పి రావటంతో నేడు వారిని సైనిక ఆస్పత్రిలో చేర్చారు. నాలుగువారాలపాటు విశ్రాంతి తీసుకోవలసిందిగా వైద్యులు వారికి సలహా నిచ్చారు. జూన్ 8వ తేదీన వారు జాతీయ శాసనసభకు బడ్జెటును సమర్పించవలసియున్నది.

కనీసవేతనాల నిబంధనలు

హైదరాబాదు, మే 20: ఆంధ్రప్రదేశ్ కనీసవేతనాల నిబంధనలకు ఉద్దేశించిన చిత్తుసవరణలు (ఫారం నెం. 3 కు) ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించారు. జులై 24 తర్వాత వీని పరిశీలనలకి తీసుకుంటారు. దీనిపై అభిప్రాయాలు ఆంధ్రప్రదేశ్ లేబర్ కమిషనర్ (హైదరాబాద్ జిల్లా) ప్రభుత్వం రెండవ కార్యదర్శి, హైదరాబాదుకు పంపవచ్చు.

జకార్తా మొదలు బాండుంగ్ దాకా చైనీయుల వ్యతిరేక ఉద్యమం వ్యాప్తి

జకార్తా, మే 20: బాండుంగ్ నుంచి జకార్తా వరకు పోయే రాజమార్గం పొడుగునా వున్న అనేక పట్టణాలలో చైనీయ వ్యతిరేక సంఘటనలు కొనసాగుతూవున్నట్లు, సుకాబూమి, జిబాదక్, జియాంచూర్ మొదలైనచోట్ల నిన్న ఈ అల్లర్లు ఘోరంగా కొనసాగినట్లు ఇండోనేషియా సమాచారశాఖ ఒక ప్రకటన చేసింది.

జకార్తానుంచి బాండుంగ్‌దాకావున్న రోడ్డు పొడుగునా చైనీయుల కార్లను ఆపి, ప్రజలగడబెట్టినట్లు గూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

అయితే ఈ అల్లర్లు ఘోరంగా జనష్టం ఎంత జరిగింది తెలియరావడంలేదు.

జార్జ్ మైదానంలో తిరిగి పోరాటం

నోసవాన్‌పై చైనా ఆరోపణ

హాంగ్‌కాంగ్, మే 21: లావోస్ మితవాద పక్షనాయకుడు, జనరల్ ఫౌమి నోసవాన్ సేనలు జార్జ్‌మైదానంలో ఆయుధప్రయోగానికి పూనుకున్నాయని నేడు పెకింగ్ రేడియో ఆరోపించింది.

'లావోస్-టి' సంతికావార్తను ఉదహరిస్తూ పెకింగ్ రేడియో తటస్థసేనలు, మితవాద సేనలు పథెట్‌లావో కార్యస్థానాన్ని ఫోంగ్ ఖవాంగ్‌ను పెక్కులావోస్ పట్టణాలను నాశనం చేశాయని తెల్పింది.

డోన్‌డాన్, బాన్‌బాన్ ఆదిగాగల నగరాలపై బాంబులను వేశారని పెక్కు ఇళ్లు నాశనమయ్యాయని, పెక్కుమంది పౌరులు మరణించటమో లేక గాయపడటమో జరిగిందని రేడియో పేర్కొన్నది. లావోస్‌లోని ఇతర ప్రాంతాలలోకూడా ఆయుధ సంఘర్షణ జరుగుతున్నట్లు రేడియో తెల్పింది.

సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదనీ, స్వదేశీ వస్తువనే అభిమానంతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత ఒత్తిడి కలిగినా, ఎందరు నిరుత్సాహపరచినా, గర్వంతోనూ, స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్లునే సదా వాడుతూ వచ్చారు.

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు. మన దేశంలోనే తయారయి, విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు, ఖరీదు హెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కానక్కర్లేదని మీరు గ్రహించారు. అంతే కాదు, మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సాధన సంపత్తి — మనుషులు, ధనం, వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా, మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికీ మిమ్ము అనుసరించేవారి మీదా రైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీకు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము బద్ధకంకణులమై వున్నాము.

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి. బొంబాయి-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.61.TEL. Greens' Advtg.

మిలమిలమెరుస్తూ మృదువుగా జారే
ఐరిస్ సిరాలు
రిసర్చి కెమికల్ లేబొరేటరీస్,
బెంగుళూరు-12 : మద్రాసు-20

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50వ.పై. 1రూ॥ లేక 2 రూ॥ చొప్పున ప్రతిరోజు, రెండు టేండర్లలో తిరిగి చెల్లించు వడ్డీతో పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD.,
(40), Qutab Road, Delhi.

ఏజెంట్లు కావలెను
ఆదర్శ్ కలము సిరాలకు అన్ని చోట్ల ఏజంట్లు కావలెను. రు. 120/- వరకు జీతము, అలవెన్సులు. షరతులకుతగిన కమీషను.
ADARSH CHEMICAL WORKS,
P. B. 87 (A. P. M)
JULLUNDUR CITY.

CALENDAR * WATCH NO 94
Gtd. 5 Years
7 JEWELS 35/
7J. SUPERIOR 40/
7J. CALENDAR 50/
*WATERPROOF Chrome Steel Indicates date and time
Size 10½
FREE INDIA WATCH Co.
POST BOX Nº 676S CAL. 7

కనబడుటలేదు
తొండ కృష్ణయ్యగారికి మీ చెల్లెలు మేడా వరలక్ష్మమ్మ తెలియజేయునది:—
మీరు ఇల్లు వదలిపెట్టి వెళ్ళినప్పటినుండి నీకొరకై ఎన్నెన్నో ప్రదేశములు వెదకినాను. నీ పాలకువలేదు. నీవు త్వరలో రావివో మనోవ్యాకులతతో నశించెదను. దయ యుంచి త్వరలో విరళ్యంతరముగా ఇంటికి రావలసినది.
ఎవరైనా తొండ కృష్ణయ్య (వయస్సు 50 సం॥ చామనచాయ వెనుకక్రాపు) అడ్రసు తెలియజేసిన తగు బహుమతి పొందగలరు.
మేడా వరలక్ష్మమ్మ,
వేజర్ల-పోస్టు, వెల్గొండజిల్లా.

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో.. రిజిష్టర్డు
గోపాలపురం తూ.గో.జిల్లా
కుష్ఠు బొల్లి
మేహపొడ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ ఆయుర్వేద పరిశోధనలు లభించును
→ కేటలాగు సలహా ఉచితము

గమనింపు:— మా వెల్లూరు బ్రాంచి లోగడ పురాడో "కాపు విధి"మంది తరలించి ఈ దిగువ వివరించిన అడ్రసునకు మార్చడమైనది.
రెడ్డి & కో., (రిజిష్టర్డు)
బ్రాంచి ఆఫీసు:
17/61. ప్రకాశంరోడ్డు (నేలు మొదలియార్ వర్కుషాపుకు సమీపంలో మేడమీద) నెల్లూరు

ఎస్.వి. శిల్పకళ శిక్షణ కేంద్రము
ఘట్టియు నాదస్వరం పాఠశాల
తి.తి.దే. దేవస్థానములు, తిరుమల
తిరుమలవద్ద నాదస్వరము పాఠశాల మరియు శిల్పకళ శిక్షణ కేంద్రములో 3 సం॥ కోర్సునందు ప్రవేశమునకు దరఖాస్తులు క్రింది సంతకపుదారునికి తేదీ 5-6-63 న గాని అంతకు ముందుగాని చేరునట్లు పంపవలెను.
అర్హతలు :
1. శిల్పకళ శిక్షణ కేంద్రము: హయ్యరుగ్రేడు సెకండరీ పాఠశాలలో IIIవ ఫారము లేక VIIIవ తరగతి ప్యాసు కావలెను. సంస్కృతము చదివినవారికి ప్రాధాన్యత చూపబడును.
2. నాదస్వర పాఠశాల: 5 వ సంవత్సరము వరకు చదివినవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను.
వయస్సు : తేది 1-7-63న 14 సం॥ నిండి, 16 సం॥ పూర్తికానివారు మాత్రమే దరఖాస్తు చేయవలెను.
షరా: శిల్పకళ శిక్షణ కోర్సునకు 16మందికి నాదస్వరం పాఠశాలకు 12 మందికి మాత్రమే 6 మందికి ప్రవేశములు పరిమితము చేయబడినది. పారంపర్యముగా వృత్తిలోని కుటుంబము వారికి ప్రాధాన్యత చూపబడును.
దరఖాస్తు ఫారమునకై 0-15 నయా పైసా స్టాంపు అంటించిన స్వంత అడ్రసుగల కవరుతో వల్లిసిటీ సూపరింటెండెంటు, టి.టి.దేవస్థానములు, తిరుపతి వారికి దరఖాస్తు చేసి పొందవచ్చును.
టి.టి.దేవస్థానములు తిరుపతి. } సి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఋణములు
సొంతవూరిమీద రు. 9600వరకు 7 ఋణము ఇవ్వబడును. సులభమైన వాయిదాలతో తిరిగి చెల్లించవచ్చును. ఉచితవివరములకు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి. RAJCO (P. F.) Box 1494, DELHI.

వాచీలు
స్టీల్ బేక్, వాటర్ ప్రూఫ్, సెంటర్ సెకండ్‌లతోగూడిన వివిధ ఫ్యాన్సీ డయల్స్ 10½ సైజు 17 జ్యువల్సు ఇండో ఫ్రెంచ్ టైంపీస్ యిప్పుడే వచ్చినవి. ధర రు. 93. రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బేక్ రు. 100 పోస్టేజి ఉచితం. ఒక సం॥ గ్యారంటీ.
GANI & SONS
Madras & Bangalore.

నోబుల్ ట్రెయినింగు పాఠశాల,
మచిలీపట్టణము
1963—64 జూనియర్ తరగతిలోనికి ప్రవేశ దరఖాస్తులు 5-6-1963 తేదీవరకు మాత్రమే అంగీకరించబడును. దరఖాస్తు ఫారములు ఈ క్రింది చిరునామాకు S.S.L.C. మార్కులు, తదితర సర్టిఫికేట్‌తో సహా పంపవలయును.
సి. హెచ్. బి. మాధవరావు,
హెడ్‌మాస్టరు.
నోబుల్ ట్రెయినింగ్ పాఠశాల, మచిలీపట్టణం.

సి. పి. డబ్ల్యు. డి., కలకత్తా
ఒక డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడు II తాత్కాలిక ఉద్యోగానికి సెయ్యూల్డు తెగల అభ్యర్థులవద్ద నుండిమాత్రమే సూపరింటెండింగు ఇంజనీర్, కలకత్తా సెంట్రల్ సర్కిల్ నెం. II, సి.పి. డబ్ల్యు. డి. 1/సి, చౌరంగీ స్క్వేయర్, కలకత్తా వారిచేత దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము: రు. 150-5-175-6-205-ఇబి-7-240 లో మామూలు అలవెన్సులు అర్హతలు—గుర్తించిన సంస్థనుండి అర్హతపొందిన ఓవర్సీర్ లేక డ్రాఫ్ట్స్‌మన్ వయస్సు: ఉద్యోగమందు చేరునవుడు 30 సం॥లోపుగ నుండవలెను. ఉద్యోగము భారతదేశమందేగాక విదేశాలకు బదిలీ చేయబడవచ్చును. ఇదివరకు సమీపమందలి ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో తమ పేర్లను రిజిస్టరు చేయకనుండినచో, ప్రస్తుతము అట్లు చేసి దరఖాస్తు ఫారములో రిజిస్ట్రేషన్ నెంబరును తెలుపవలెను.
DA-XI(273)/63

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంకేతిక విద్యాశాఖ
హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్
1963-64 సం॥కు జూనియర్ సాంకేతిక పాఠశాలలకు ప్రవేశము విషయమై నోటిఫికేషను
ఇందుకు సంబంధముగ ఇంతవరకు ప్రకటించిన నోటిఫికేషనుకు కొద్దిగ మార్పుచేయడమైనది. జూనియర్ సాంకేతిక పాఠశాలలలో ప్రవేశమునకు మంచి ఆరోగ్యము ఇతర విధములగ అర్హతగలిగి జూలై 1వ తేదివాటికి 13సం॥ నిండి, 17 సం॥ పూర్తిగాని అభ్యర్థుల విషయము ఆలోచింపబడును.
దరఖాస్తు అందుకొనబడుటకు చివరి తేది 10-6-63 వరకు పొడిగించబడినది.
హైదరాబాదు. ఆం.ప. } డైరెక్టర్ సాంకేతిక విద్య.

శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్,
పిమ్మరాజపురం, తణుకు
పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
1963—64 సం॥ సివిల్, మెకానికల్ మరియు ఎలెక్ట్రికల్ డిప్లొమా కోర్సులలో ప్రవేశమునకు నిర్ణీత ఫారములో దరఖాస్తులు ప్రిన్సిపాలువారిచేత 1-7-63 తేదీవరకు అందుకొనబడును. ప్రాస్పెక్టసు మరియు దరఖాస్తు ఫారము సెట్టు ఒకటికి రు. 1/- ప్రిన్సిపాలుగారికి మనియార్డరు ద్వారా పంపి పొందవచ్చును. ఒక్కొక్క కోర్సునకు (సివిల్ మెకానికల్ మరియు ఎలెక్ట్రికల్ కోర్సులు) విడివిడిగా దరఖాస్తులు పంపవలెను.
దరఖాస్తు ఫారమునకైన దరఖాస్తుతో కింది వాటిని జతపర్చవలెను.
(1) 90 న. పైసలు స్టాంపుమాత్రం అంటించిన స్వంత అడ్రసుగల 9"×4" సైజు కవరు
(2) దరఖాస్తు ఫారము ఖరీదు క్రింద చెల్లించిన మొత్తమునకు పొందిన ఎం. ఓ. తపీదు.
షరా: తనిసి అర్హతలు: కాంపోజిట్ మేతమెటిక్స్‌తో ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు (లేక దానికి సమ అర్హత) లేక బైఫర్‌కేషన్ కోర్సు స్కీముక్రింద ఇంజనీరింగు.
ఎస్.ఎస్.ఎల్.సి. లేక పి.యు.సి.లో 50% కంటే ఎక్కువ మార్కులు పొందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.
తణుకు. 9-5-63 } ప్రిన్సిపాల్

శాంతి కాలములోను, యుద్ధ కాలములోను
చైనా వారి దురాక్రమణ
భారత ప్రధానమంత్రి ప్రధాని చౌ-ఎన్-లైకి వ్రాసిన లేఖలు — ఉదాహరణాత్మక దేశ పటములతో సహా — ఈ పుస్తకములో వున్నాయి. 9 పటములతో సహా
దీని వెల : 25 నయా పైసలు.
పబ్లికేషన్స్ డివిజన్,
ఢిల్లీ : ఓల్డ్ సెక్రెటేరియట్.
మద్రాస్ : ఆనందపాగర్, 8, శాక్షోసు స్ట్రీట్.
DA 63/63

అహంకారం పెరిగితే అధఃపతనమే

అధికారంలో ఉండే నాయకులకు రఘురామయ్య హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాదు, మే 20: "ఉద్యోగముకాని, మంత్రిత్వముకాని దొరకడం ఈ రోజుల్లో చాలా సులభం. ఒక ప్రత్యేక కులానికి చెందితేనో, లేదా నాయకునికి విసనికర్ర పట్టుకుని విసిరితేనో ఇవి లభిస్తాయి సులభంగానే. కాని ఈ పదవులు అశాశ్వతాలు. సినిమా తెర మీద వచ్చిపోయే బొమ్మల వంటివే ఇవి. స్థిరంగావుండేది ప్రజల మన్నన, మనుష్యుల నిజాయతీ" అని కేంద్రరక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ కొత్తరఘురామయ్య కాంగ్రెస్ అధ్యక్షునితోపాటు కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాలలో పర్యటించిన సందర్భంలో ఉద్బోధించారు.

శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్య, ఇతర నాయకులు నిన్న కరీంనగర్ జిల్లా అంతర్గాం, పెద్దపల్లి బహిరంగసభలలో ప్రసంగించారు (కరీంనగర్ పట్టణసభ వార్తను వేరేచ్చాము.)

కేంద్రమంత్రి తమ ఉత్తేజకర ప్రసంగంలో కులమత తత్వాలను నిశితముగా విమర్శించారు. ఆయన ఇట్లా అన్నారు: "ఉన్నాసాలలో నీతులు, ధర్మాలు బోధిస్తూ, ఆచరణలో మాత్రము బిల్లా, జిల్లాలలో పెత్తనాలు. ఉద్యోగాలు తమ బంధువులకు అనుచరులకు వంపిణీచేసే విధానము దుంతోకాలము కొనసాగదు. ఎల్లకాలము దేవాలయంలో ధర్మకర్తలుగా వుంటామంటే ప్రజలు సహించరు. శమాయుకత్వము ఎల్లకాలము వుండదు. (ప్రజలు మేలుకొంటున్నారు: అపార్థిశలు ఇల్లాంటి వ్యక్తుల చర్యలను కనిపెడుతూ వున్నారు. ఎవడి సొత్తు ఇది అధికారము— అహంకారము— అంధకారము— అధః పతనము— ఈ పరిణామం గలిగి గుర్తిందాలి. లేకుంటే ప్రజలే గుర్తించేట్లు చేస్తారు."

ఈ సభ లన్నిటిలోను కాంగ్రెసు అధ్యక్షులు, కేంద్రమంత్రి ఇర్పురూ — కాంగ్రెసు త్యాగచరిత్ర, దేశరక్షణ కర్తవ్యాలను గురించి విపులముగా మాట్లాడారు.

వదివెన్నిదవ తేదీన కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ రఘురామయ్యగార్లు ఆదిలాబాద్ జిల్లా నిర్మల్, లక్షెట్టిపేట, మంచిర్యాల, బెల్లంపల్లి—బహిరంగసభలలో పాల్గొన్నారు. బెల్లంపల్లి బొగ్గుగని కార్మికులు, మంచిర్యాల సిమెంటు కార్మికులు ఆశీపనఖ్యలో ఇతర ప్రజానీకముతోపాటు సభలకు హాజరైనారు. శాసనసభ్యులు శ్రీ సి. మాధవరెడ్డి, శ్రీ కె. రామచంద్రులు, శ్రీ గోపిడి గంగారెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పట్నికర్ ప్రభుతుల నాయకుల పర్యటన జయప్రదము కావడానికి ఎంతో కృషిచేశారు.

ఆదిమాబాద్‌జిల్లా పర్యటనలో కాంగ్రెస్ అధ్యక్షులకు పేద పరిజనులు అసంఖ్యాకంగా బంజరుభూములు కావాలెనని, ఇళ్ళస్థలాలు కావాలని, మహజర్లు ఇచ్చారు. తాము ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ సమస్యలపై సత్వర పరిష్కారానికి ప్రత్యేక సిబ్బందిని వేయడము జరిగిందని. ఇప్పుడు పరిస్థితి యెలా వున్నదో తెలియదని, మేమె నా పెద్దలందరు ఒక్కప్రాంతపై నిలబడి ఒకేమండ—కాంగ్రెస్ జెండా క్రింద నిలిచి తమ పాక్షుల సాధించుకోవాలని శ్రీ సంజీవయ్య ఉద్బోధించారు.

కాంగ్రెస్ అధ్యక్షులు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజల కష్టాలను ఈడేర్చవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. వారు ఇంకా ఇల్లా అన్నారు:

"చరిత్ర చూస్తే నగరమాంధాతలు షట్చక్రవర్తులు ఎందరో ఈ దేశాన్ని పరిపాలించారు. ఐతేవారందరి పేరు చిరస్థాయిగానిల్వలేదు. మంచి చేసినవారికే ప్రజలుమరిచిపోరు. మంచిచేసినవారినే ప్రజలు జ్ఞాపకం వుంచుకుంటారు. నేడు మనకు తెలుసు. కారేరాజుల, రాజ్యములు కలుగవే, గర్వోన్నతిన్ బొందరే అన్నట్లు ఎంతో మంది కాలగర్భంలో కలిపి పోయారు. నేడు కూడా అంతే. అధికారములో వున్న మంత్రులు ప్రజాభిప్రాయానికి భిన్నంగా పరిపాలన సాగిస్తే ఏలాంటి తీవ్ర పరిణామాలు కలుగుతాయో గుర్తించాలి. పదవులలో వున్నవారు ప్రజల కష్టాలను తీర్చకుండా అన్నులు, భూములు, బస్సులు లారీలు పర్మిట్ కొట్టుకొనుక్కోవడం (దోపం, ఎవరైతే ప్రజల కోర్కెలను కాలదన్నుతారో, అలాంటి వారి పరిపాలనను ప్రజలు రావణరాక్షస రాజ్యంగా భావిస్తారంటే తప్పేముంది? ఇంతకంటే మరో విచార కరమైన సంగతి మరొకటి వుంది. కొందరు మహానుభావులు ప్రధాని నెహ్రూను గూర్చి కూడా నీచంగా మాట్లాడుతున్నారని విన్నప్పుడు ఎంతో విచారం కల్గుతుంది. ఇది దారుణమైన విషయం. క్షమించరాని ఘోర అపరాధం అల్లాంటి నీవు ప్రాణంలేని మన ప్రియతమ వాయువుని నిందించే దోపులను, మనం ఒక కంటి కనిపెట్టాలి, వారి ఆటలు ఆరికట్టాలి. అప్పుడే దేశానికి భవిష్యత్తు.

"చైనా దాడివల్ల ఏర్పడిన యీ క్లిష్ట పరిస్థితులలో మనం దేశాన్ని అర్థికంగా, పారిశ్రామికంగా సైనికంగా బలవత్తరం చేసుకోవాలి. ఆయుధోత్పత్తిలో మనం స్వయం సమృద్ధులం కావాలి. ఎల్లకాలం ఇతర దేశాలపై ఆధారపడటం మనదేశ గౌరవానికి భంగకరమైన విషయం."

ఫరూక్ ఆలీ తొలి ఓటమి

జాతీయ చదరంగం

బొంబాయి, మే 20: కొద్దిలో బిరుదు గెల్చుకొనవున్న సమయంలో ఫరూక్ ఆలీ, ఆఖరు 14 వ వరుసలో నేడు తొలి పరాజయాన్ని చవిచూచారు. అయినప్పటికీ మొత్తం 14 పాయింట్లలోను 11 పాయింట్లతో ఫరూక్ యింకా అగ్రగాములుగానే ఉన్నారు. మధ్య ఆటలో ఆయన పొరపడి జి. శేఖర్‌చేతులో ఓడిపోయారు.

బిరుదుకోసం ఫరూక్‌తో సన్నిహితంగా పోటీపడ్డున్న యింకో మహారాష్ట్రీ ఆటగాడు యస్. డి. సఖార్కర్, వానర్ ఆలీ (ఉత్తర ప్రదేశ్)ల పోటీ పర్యవసానం రేపు తేలేవరకు ఫరూక్ పరిస్థితి యిదమిత్థంగానే ఉంటుంది.

ఈ పోటీ డ్రా అయితే ఫరూక్, సఖార్కర్‌లు సమఉజ్జీలౌతారు.

సమన్య పరిష్కారం కావటానికి వీ రుభయులు నస్సీడు కనీసం నాలుగుగేములు ఆడవలసి ఉంటుంది.

కూడు, నాలుగు, అయిదు స్థానాలకు పోటీ చేస్తున్నవారిలో హుస్సేన్ ఆలీ (హైదరాబాద్) తిక్ (ఆంధ్ర) ఉన్నారు.

చిత్తూరు బాడ్మింటన్ పోటీ

చిత్తూరు, మే 20 (చిత్తూరు విలేకరి): చిత్తూరు క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయబడిన బాడ్మింటన్ టూర్నమెంటులో నేడు యంగ్ మెన్స్ అసోసియేషన్ (కాపాస్ట్రి), చిత్తూరు వి.బి.సి. ఫెన్స్‌ను; చిత్తూరు పోలీస్‌ఫెన్స్, రేణిగుంట గాంధీ మెమోరియల్ క్లబ్‌ను; చిత్తూరు బూసాఫెన్స్ సీలేరు బ్యాడ్మింటన్ క్లబ్బును ఓడించాయి.

స్థానిక వ్యాయవాది క్రీడాకారుడు అయిన శ్రీ కె. సి. వరదాచారి యీ టూర్నమెంటుకు పారంభోత్సవం చేశారు

2 పెళ్ళి ఊరేగింపుల మధ్య కాల్పులు

ఒకరి దుర్మరణం, 7 గురికి గాయాలు

పాట్నా, మే 20: నేటిఉదయం పాట్నా జిల్లా పూన్‌పూన్ [illegible] కుచెందిన లోడిపూర్ గ్రామంలో రెండు ఊరేగింపుల మధ్య సంఘర్షణ జరిగిన ఫలిత [illegible] ఒకరు మరణించారని, 7 గురు గాయప [illegible] ఇటటికి చేరిన అధికార వార్త తెల్పుతున్న [illegible]

కౌడ్‌స్కీకర్గుండా గ [illegible] జానాను విని సింపజేసేందుకు ఈ గ [illegible] కోగింది. ఆ సందర్భంలో ఒక ఊరేగింపు వారు కాల్పులు జరపటంలో ఒకరు మరణించారు, ఏడుగురు గాయపడ్డారని వార్త తెల్పుతున్నది.

అస్సాంకు ఆహార ధాన్యాల సరఫరా

కేంద్రానికి రాష్ట్ర కాంగ్రెస్ విజ్ఞప్తి

గౌహతి, మే 20 అస్సాంకు వెంటనే ఆహారధాన్యాలు సరఫరా అయ్యేట్లు ఏర్పాటు చెయ్యవలసిందిగా అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కేంద్రాన్ని కోరుతూ నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

రాష్ట్రంలో చాలా చోట్ల బియ్యం కొరత ఏర్పడివున్నదని ఆ పంతాలకు బియ్యాన్ని వెంటనే సరియైన సంస్థద్వారా సరఫరా చేయించవలసిందని ఈ సంఘం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

త్వరతోనే విడుదలకాబోతున్న రాజరాజేశ్వరివారి "ఆప్తమిత్రులు" చిత్రంలో అనురాగదంపతులు: కాంతారావు, కృష్ణకుమారి.

నెల్లూరు జిల్లాపరిషత్ నూతన భవనం

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

(స్వకీయ విశేష)

నెల్లూరు, మే 21: నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయ నూతన భవనానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

సమాచారకేంద్రానికి, పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మాణంచేసిన జిల్లాస్థాయి యంకు ప్రణాళికల మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కూడా హాజరయ్యారు.

జిల్లాపరిషత్ కార్యాలయం నూతన భవనం ఎలువ ఒకలక్షరూపాయలు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి స్వాగత వినతి, తొన్నిమ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మంత్రులు డా॥ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గౌరవార్థం సమర్పించారు.

"ప్రభుత్వమునకు అప్పగించేపద్ధతిపై విద్యుత్ పరఫరా గావించు విధానము వ్యవసాయాభివృద్ధికి ప్రతిబంధకముగా నున్నది. పావెడెంట్ ఫండు చిల్లరలు నుండి గ్రామీణ విద్యుత్ పరఫరాపథకాలకు అప్పు యిచ్చుటకు సంసిద్ధతను తెలియజేస్తూ అందుకు ప్రభుత్వ ఆమోదమును కోరియున్నాము. ఉపాధ్యాయుల సంక్షేమనిధి ఏర్పాటు, జిల్లా పరిషత్‌కొబ్బరిది గృహనిర్మాణ పథకము, ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో మంచి ఫలితాలు సాధించిన ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులకు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు నొసంగు పథకములను ప్రభుత్వమోదమునకు పంపివున్నప్పటికీ, నేటికీ ఆపథకములు మంజూరుకు లేదు. నావున పై పథకములన్నిటికి సత్వరమే ఆమోదమును ప్రకటింపజేయుటకు మంత్రివర్యులు సహాయంచేయవలెనని" వినతిపత్రంలో అభ్యర్థించారు.

శ్రీ మోచర్ల రామకృష్ణయ్య (అడ్వొకేట్), శ్రీ దర్శి రామమూర్తి (వి. ఆర్. కాలేజి లెక్చరర్) గార్లు ముఖ్యమంత్రిని ప్రశంసిస్తూ పద్యరత్నాలు చదివారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కృతజ్ఞతను వెల్లడిస్తూ, ప్రశంసలకు అర్హుడయ్యేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఆయన యింకా యిలా అన్నారు: "అధికార వికేంద్రీకరణకు పరిషత్తులు ముఖ్యము. జిల్లాలో జరిగే కార్యకలాపాలన్నిటిని సమన్వయ పరచవలసి వున్నందున జిల్లా పరిషత్‌లకు సమితులకంటే ఎక్కువ అధికారాలున్నవి. లోపాలను సవరించి, సమన్వయాన్ని సాధించేందుకు అవసరమైన అధికారాలు జిల్లాపరిషత్‌లకు యివ్వబడినవి. నూతన పంచాయతీ బిల్లు తయారు చేయబడుతున్నది."

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ, గ్రామాలలో వైరవర్గాలంటూ వుండరాదని, అధికారులకు పరిపాలన సంబంధమైన దృక్పథమే గాకుండా ప్రచార దృక్పథంకూడా వుండాలని అన్నారు. జిల్లా కాంగ్రెసు భవన నిర్మాణము త్వరలో పూర్తిచేయబడి మన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిచే ప్రారంభించబడుతుందని ఆశిస్తున్నామన్నారు.

ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రములో జిలాపరిషత్‌లు నిర్వహణ తమకు సంతోషకరంగా వున్నదని, నెల్లూరు జిల్లాపరిషత్ ఉత్తమమైన పరిషత్‌లలో ఒకటని అన్నారు. పశ్చిమగోదావరిజిల్లాలో మాదిరిగా పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించే స్కూళ్ళకు ప్రధానోపాధ్యాయులకు గ్రేడులను యివ్వాలని సూచించారు. ప్రజలంతా ఏకమై దేశాభివృద్ధికి కృషిచేయాలని ఉద్బోధించారు. ఇతర శాఖలమండి జిల్లాపరిషత్‌లకి తీసుకోబడిన అధికారులు విశ్వాసపాత్రంగా లేరని, శ్రద్ధగా పనిచేయడము లేదని కొన్నివర్గాలు భావించడాన్ని మంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డి నిరసించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీ సంజీవ రెడ్డి స్వర్ణోత్సవం

హైదరాబాదు, మే 21; ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వర్ణోత్సవం జూన్ మాసపు వారంలో చేయడానికి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసువారు తగిన సన్నాహాలు చేస్తున్నారు. ప్రణాళికల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షతను జరిగిన సమావేశంలో ఏర్పాటు అవుతూ వుంది. ఈ సందర్భంలోనే ఒక సంచికను ప్రచురించ దలిచారు. రాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. గోవిందరెడ్డి నేడిక్కడ విలేకరులతో జూన్ నెలలో తగినవిధంగా శ్రీ సంజీవరెడ్డి స్వర్ణోత్సవాలు చేయాలని అన్ని జిల్లాసంఘాలను విజ్ఞప్తిచేశారు.

క్రీడారంగం

పెట్రోషియన్‌కు చదరంగపు బిరుదు

ప్రపంచ ఛాంపియన్ పోటీలలో మిఖైల్ బోట్వినిక్‌పై విజయం

మాస్కో, మే 20: సోవియట్ యూనియన్‌కు చెందిన టైగ్రాన్ డెట్రోషియన్ ప్రపంచ చదరంగపు బిరుదును నేడు చేపట్టారు.

ఇక్కడ జరుగుచున్న ప్రపంచ చదరంగపు ఛాంపియన్‌షిప్ పోటీలలో, తన సోదర విదేశీయుడైన మిఖైల్ బోట్వినిక్‌తోలడిన 22వ గేములో సమఉజ్జీ కావటంద్వారా పెట్రోషియన్ ఈ బిరుదు సాధించగలిగారు.

ఈ గేము డ్రా కావటం చూలంగా, పెట్రోషియన్ ఛాంపియన్ షిప్‌ను చేపట్టటానికి కావలసిన ½ పాయింటు లభించింది. 21 వ గేము పీస్మాట అయినకు 12.5 పాయింట్లు చేకూరినవి. బోట్వినిక్ 9.5 పాయింట్లు మాత్రం సాధించగలిగారు.

బోట్వినిక్, 1948 లో ప్రపంచ చదరంగపు ఛాంపియన్ అయిన తరువాత రెండు సార్లు మాత్రం. ఒకసారి వాసిలీస్మైస్లోవ్‌కు, మరొకసారి మిఖైల్ తాల్‌కు బిరుదు కోల్పోయారు.

ఈ బిరుదును యిప్పుడు పెట్రోషియన్ స్వాధీనం చేసుకున్నారు.

సెమీఫైనల్లో సికింద్రాబాద్ జట్టు

కోయంబత్తూర్, మే 20 యల్. ఎన్. టి. నంజప్ప మెమోరియల్ అఖిలభారత ఫుట్‌బాల్ టోర్నమెంటులో సికింద్రాబాద్ బ్లూస్‌జట్టును, మైసూర్ కె. ఆర్. మిల్స్ జట్టుకు మధ్య నేడుజరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచి, ఆదనంగా మరికొంత వ్యవధియిచ్చినా ఎటూతేలక పోవటంవల్ల టాస్ మూలంగా నిర్ణయించవలసి వచ్చింది.

టాస్‌ను సికింద్రాబాద్ జట్టు గెల్చుకున్న కారణంగా రేపు సెమీఫైనల్‌లో మదరాస్ ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీజట్టుతో ఆడుతుంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ. 7; మ. 1.50; సా. 7; ఆంగ్లంలో వార్తలు: ఉ. 8; మ. 1.30; సా. 6; రా. 9.]

గురువారం, మే 23

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 వస్తు తాంతం 7-20 హిందూస్థానీసంగీతం శిక్షణ 7-30 లలిత సంగీతం: ఎస్. లక్ష్మి సరసహారి 7—45 కారుకురిచి అరుణాచలం నాదస్వరం 8-15 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం కార్మికులు — వ్యాయచట్టము ప్రసంగము 1-00 స్త్రీలకు 1-30 లలిత సంగీతం: ఎమ్. బాలమురళీకృష్ణ 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ 6-05 ప్రాం. వా. 6-20 చహల్ పహల్ ఉర్దూలో కదంబ కార్యక్రమం 7-15 మరాటీ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రాగం. తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 సి రామ సంగీతం 8-45 షేక్ దావూద్: తబ్లా 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము పర్వతారోహణ (తెలుగు) 10-00 డి. శంకరబాబు: ఖయాల్ 10 35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49. 02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 1-00 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 1-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వార్తలకు ఎక్కిన ప్రజలు — రాజ్యాలు: హిమాలయ పరిపాలన రాజ్యాలు ప్రసంగం 7-45 ఎ వలె 9-15 భారతద

ఆంధ్రా యూనివర్శిటీ:

మెట్రిక్యులేషన్ ఫలితాలు

వాల్తేరు, మే 21 : 1963 మార్చిలో జరిపిన మెట్రిక్యులేషన్ పరీక్షలో క్రింది పేర్కొన్నగల అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు:

ప్రథమశ్రేణి:—93 255 59 78 684 967 68 1255 1377 94 1400 15 28 88 1501 26 39 1668 1913 33 84 2010 45 72 73 89 93 95 2127 2330 2440 87 89 98 2503 19 26 33 34 43 64 2621 96 2713 75 3340 47 81 92 94 3720 29 30 31 48 54 69 95 3815 3925 4038 69 75 93 4131 67 4279 4485 4504 21 48 4603 21 90 96 4775 85 86 90 97 99 4800 10 17 23 24 25 28 31 36 70 4938 59 5041 5128 5304 15 5566 5805 09 12 23 26 29 49 6190 98 9212 28 42 59 68 83 6306 08 45 74 6440 7006 24 45 65 7115 16 52 54 87 92 7211 7375 7691 7727 31 34 40 56 62 64 66 68 70 76 97 7800 02 04 05 11 27 47 61 66 83 7900 06 07 11 12 13 14 18 21 23 36 8175 8268 8407 41 మరియు 8574.

ద్వితీయశ్రేణి:—20 34 36 50 63 85 89 90 94 107 22 24 46 89 94 99 210 47 49 97 305 13 31 35 78 98 425 51 58 77 79 91 508 48 84 89 617 18 29 85 92 705 19 46 48 63 813 17 22 77 99 913 35 36 46 49 56 58 62 63 70 88 92 95 96 97 98 1007 15 27 76 88 1112 16 39 56 77 82 1221 22 61 95 1397 1414 20 33 93 1544 51 58 1615 79 1723 55 76 1872 88 97 98 1902 06 08 09 27 28 45 46 47 49 51 55 58 67 81 89 91 92 2001 10 19 26 50 51 52 75 86 87 88 90 92 94 2108 21 59 70 2212 41 45 2371 75 92 2403 10 26 30 34 39 42 52 60 65 71 97 2535 47 50 97 2668 86 87—ఎ 2703 20 41 54 81 86 2849 72 73 2903 33 44 47 51 3024 31 45 63 70 3128 33 54 3222 24 34 73 3331 48 87 89 90 91 3403 88 3540 41 60 81 3629 98 3703 15 46 50 53 56 59 65 67 91 98 3801 01—ఎ 02 3912 16 23 41 44 54 59 82 85 4013 47 4104 13 20 29 30 46 62 73 94 4208 16 41 75 76 77 78 81 87 91 4320 25 38 40 47 66 70 4411 39 73 92 4507 10 32 43 51 52 93 4604 09 14 16 28 39 45 46 47 59 62 67 75 77 78 80 94 95 4709 11 24 31 54 57 74 93 4805 16 18 27 30 43 45 62 72 78 4910 18 28 35 43 50 58 68 69 73 86 89 5004 21 80 81 98 5110 53 61 66 5244 75 92 5306 13 34 46 5522 53 54 59 60 62 76 80 5767 5816 21 63 85 5913 18 20 37 39 48 72 86 99 6001 05 49 56 58 6103 05 15—ఎ 20 23 29 31 35 52 58 60 65 99 6210 21 24 33 38 47 60 89 6330 61 6457 79 6500 61 80 6614 6736 42 70 81 95 6870 6914 95 7016 17 26 39 41 66 69 72 74 90 7101 21 22 29 32 37 38 49 55 56 61 70 72 86 90 7204 10 23 28 44 48 51 55 7300 19 37 54 60 78 81 90 7411 14 60 80 7510 37 50 7663 68 72 92 7702 18 22 41 43 45 47 51 71 73 74 75 85 7809 41 57 65 68 71 78 93 7901 02 04 09 16 17 22 25 26 74 81 8039 55 8124 57 65 69 74 89 97 8218 19 24 31 45 48 51 8319 56 57 78 84 8469 8500 03 30 55 62 8652 71 8708 18 28 52 74 మరియు 8779.

తృతీయశ్రేణి: 1 8 9 15 18 19 37 39 42 55 59 68 70 72 74 76 79 81 83 106 10 13 15 18 20 25 29 32 36 38 41 45 50 51 52 63 66 70 71 74 80 82 93 98 201 03 05 07 11 12 21 28 32 38 40 88 95 302 16 17 25 33 38 39 40 44 46 48 51 52 59 68 75 81 82 84 85 86 93 94 401 18 28 29 31 39 43 45 46 63 66 69 70 75 80 83 85 86 87 88 93 96 99 500 01 03 07 11 12 16 22 24 27 32 33 34 40 51 55 56 59 63 069 72 74 78 85 98 602 19 25 33 34 39 40 44 49 53 57 59 65 67 74 79 80 82 83 90 91 95 98 706 15 20 20—ఎ 21 24 25 28 51 60 62 70 82 84 90 91 93 94 95 800 03 07 16 18 24 26 29 30 31 32 36 37 43 47 50 59 60 62 69 70 71 71 (ఎ) 72 75 78 92 94 96 908 12 15 16 17 18 21 23 28 29 34 37 42 43 45 47 48 51 55 61 65 69 72 73 74 77 78 80 82 83 86 87 89 93 94 (ఎ) 1000 03 09 10 11 14 17 18 22 23 24 28 29 33 34 48 49 51 53 59 82 84 89 96 97 98 1122 28 31 40 41 43 47 50 52 53 55 58 62 63 66 67 69 70 73 74 75 78 79 81 85 98 1201 04 17 25 27 29 36 37 38 42 45 54 58 70 79 80 82 83 90 92 97 1301 02 06 08 19 26 28 32 33 41 43 45 49 54 59 65 70 74 76 95 1406 09 11 21 29 32 39 45 47 58 63 69 75 78 79 81 96 98 1502 03 03 (ఎ) 04 16 19 21 24 32 38 42 46 48 50 61 (ఎ) 72 81 92 96(ఎ) 1604 18 22 24 33 35 47 54 60 64 65 (ఎ) 71 72 85 86 87 93 95 96 97 98 1700 04 06 08 11 14 15 16 20 21 22 24 25 29 35 37 41 42 43 44 48 50 65 66 67(ఎ) 68 78 79 83 89 94 1805 06 12 13 (ఎ) 14 17 20 25 26 28 29 31 34 44 46 53 55 61 63 64 75 78 80 82 89 92 93 99 1900 01 03 04 07 10 11 12 17 18 22 24 25 57 60 71 72 78 79 88 2000 02 17 21 27 29 32 35 37 41 49 54 56 58 63 66 69 76 77 78 82 83 85 2104 07 17 19 22 25 30 39 48 51 52 56 57 64 65 92 (ఎ) 93 99 2211 20 26 30 54 62 65 67 68 69 70 71 74 (ఎ) 81 96 2300 01 04 09 13 16 21 25 28 29 31 32 33 44 48 51 52 53 59 63 70 78 80 81 84 85 86 88 93 98 2407 13 38 44 45 49 51 59 63 73 88 90 2500 05 10 12 24 38 39 48 54 55 69 73 77 84 92 2601 10 16 26 39 51 52 53 61 70 78 90 92 93 2701 02 32 44 45 68 72 83 87 88 96 99 2809 14 16 20 24 32 34 48 48 (ఎ) 54 57 61 63 64 74 84 93 95 96 99 900 01 02 04 15 43 46 65 66 72 78 80 86 89 91 96 (ఎ) 99 3000 03 04 06 14 29 32 44 47 49 52 53 57 59 60 61 66 67 72 73 75 87 88 98 3100 04 05 07 08 27 31 35 37 38 41 42 46 55 57 62 68 70 73 78 79 87 88 90 95 98 3201 02 09 11 17 21 23 25 31 52 53 56 57 58 60 61 63 66 67 70 71 75 76 79 81 85 87 88 89 94 3301, 02 04 17 19 20 21 22 23 24 25 26 28 33 35 (ఎ) 38 43 44 45 52 54 55 68 82 88 93 418 35 48 62 74 80 84 87 90 91 3503 39 42 52 56 59 63 69 74 80 82 84 95 3605 06 35 36 37 44 45 50 52 54 58 74 85 86 87 88 93 99 3704 08 10 12 13 14 17 25 32 36 60 66 68 79 86 87 88 92 97 3819 21 32 41 42 45 56 57 58 60 64 68 74 76 79 81 95 99 3918 22 30 55 61 65 (ఎ) 79 95 4012 14 51 56 60 70 71 74 76 78 81 86 92 94 4108 09 27 32 52 53 55 57 58 61 64 66 69 71 75 77 87 92 93 4203 09 24 32 34 46 47 50 51 54 55 56 58 60 68 70 72 82 86 93 98 4303 06 09 13 16 26 29 36 37 44 45 49 55 56 57 59 64 71 72 73 78 79 80 86 90 95 99 4401 02 03 06 07 15 17 20 38 48 49 51 60 61 62 66 69 70 81 82 87 90 91 93 95 96 97 98 99 4500 05 12 46 53 56 59 64 66 67 71 76 77 79 80 81 83 86 97 4605 11 12 15 17 22 32 37 40 41 42 48 49 52 56 57 64 65 66 73 74 79 81 86 89 91 93 97 99 4700 01 02 04 05 11 12 13 14 16 17 18 19 22 23 26 27 29 30 32 34 43 44 45 46 48 53 56 62 66 70 71 72 (ఎ) 73 (ఎ) 76 80 94 4802 07 08 09 13 20 21 22 29 33 37 41 44 46 51 56 57 58 67 71 75 76 80 82 87 88 (ఎ) 89 90 92 93 95 95 (ఎ) 97 99 4900 05 06 07 08 11 25 29 36 37 40 42 47 60 63 70 80 82 93 94 95 5000 01 05 11 12 19 28 32 33 35 42 48 49 52 53 54 58 60 63 65 66 67 70 73 75 76 79 82 83 84 86 90 91 97 5100 04 05 09 09 (ఎ) 11 14 20 21 34 36 37 40 42 49 52 54 55 56 59 60 62 69 69 (ఎ) 74 76 77 81 83 86 87 98 5204 07 11 13 14 15 16 20 22 28 29 30 32 37 38 42 45 49 51 53 56 61 62 69 71 74 76 77 82 90 91 94 5305 07 08 09 17 18 25 49 55 57 63 78 87 5414 40 43 98 5500 3 5 8 12 16 26 28 37 40 46 47 51 64 65 69 70 71 75 79 87 5600 03 04 10 22 25 32 33 45 63 80 84 89 90 91 92 95 5705 08 09 10 18 25 26 35 50 63 74 82 83 84 96 5808 10 19 22 37 43 58 60 61 62 64 65 66 67 70 74 84 86 91 94 5900 07 14 16 19 24 26 29 32 57 67 70 73 75 77 79 81 83 84 89 95 6000 02 08 11 27 37 42 43 45 59 60 67 72 76 77 78 90 91 6106 07 08 09 10 11 26 30 36 41 47 56 63 66 75 80 82 86 89 6201 18 26 27 46 55 57 64 95 6305 14 15 31 32 34 36 38 40 43 48 49 55 70 72 76 94 97 98 6402 07 12—ఎ 17 19 20 27 33 36 45 49 58 61 62 74 77 82 83 89 99 6505 06 10 11 24 35 43 49 51 52 55 66 76 77 79 89 90 91 96 6600 06 15 17 28 47 52 59 62 63 71 72 75 84 6703 04 16 22 23 31 33 62 72 75 99 6804 17 31 34 50 51 65 72 81 84 85 89 91 6904 08 11 13 23 25 30 37 43 45 46 54 61 68 91 94 99 7000 02 05 13 27 46 49 64 68 77 80 87 95 7100 07(ఎ) 17 25 26 36 42 44 50 63 64 66 71 75 77 85 88 89 99 7202 12 13 16 17 21 39 40 46 47 49 52 54 64 67 68 70 77 83 88 90 92 95 96 7303 07 17 18 25 29 30 32 34 40 41 43 51 53 55 68 70 71 74 76 77 80 88 93 7400 01 02 06 08 09 19 20 34 51 57 69 82 95 97 7505 06 16 23 24 32 35 36 39 40 43 46 51 53 57 58 62 63 66 67 69 70 73 83 85 86 89 92 7601 04 08 09 12 16 18 20 22 23 31 34 49 50 56 65 69 70 75 83 84 95 96 7700 04 05 10 39 48 57 63 91 95 98 7803 06 08 12 18 24 26 35 37 43 53 54 59 62 63 64 67 73 75 84 86 89 90 95 96 99 7903 05 10 15 20 32 33 34 38 41 46 52 53 60 62 67 68 77 79 83 90 97 8001 2 5 8 12 13 14 15 23 25 27 40 45 46 48 53 60 64 65 68 69 70 71 76 78 80 82—ఎ 88 8100 03 05 08 19 23 25 26 28 29 31 35 39 48 55 56 62 67 70 72 76 77 87 88 90 93 94 95 8201 10 29 33 36 39 41 50 55 56 59 62 67 73 84 86 88 92 93 94 96 8300 1 4 5 6 8 14 15 17 32 34 35 36 39 42 44 46 48 51 55 59 60 69 93 95 8403 26 34 38 75 79 80 90 91 92 93 94 98 8502 07 08 15 16 20 21 32 33 38—ఎ 41 44 45 47 51 58 60 68 88 92 95 97 98 99 8602 18 26 27 28 30 33 34 37 73 74 76 77 82 85 88 97 98 99 8705 10 11 21 24 26 30 32 33 43 44 47 54 59 62 64 66 68 75 77 78 84 89 మరియు 94.

ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు ఆపివేయబడినవి:

45 268 77 318 471 73 89 565 808 27 1101 1323 27 1482 1940 2174 97 2383 2423 29 36 37 41 68 2522 53 2694 2709 2890 2955 3005 89 93 3147 71 3236 82 84ఎ 91 3303 61 62 74 75 76 85 86 98 99 3405 07 26 27 28 31 32 42 43 58 63 64 3554 3694 3968 4065 4285 99 4300 01 17 18 46 61 62 63 65 4421 34 55 72 75 4682 4932 33 5038 69 5310 5499 5510 5868 5922 31 38 6062 6195 6438 43 6750 6973 76 7135 7309 72 7470 7541 42 7671 7993 8019 77 79 89 90 93 94 95 96 8110 11 12 13 14 15 45 47 96 8203 04 08 09 16 17 8431 84 8501 53 8663 8715 80 మరియు 8781.

క్రింది నంబర్లు గల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తరువాత ప్రకటించబడును:—857 1090 1219 31 1423 1543 71 2048 59 81 2391—ఎ 2501 2606 3977 4016 4904 45 71 6239 50 69 93 6322 83 86 87 88 90 91 6593 6604 24 54 6787 6953 64 7019 7271 7383 7426—ఎ 7429 55—ఎ 7586—ఎ 7624—ఎ 73 7807 7836 8333 8411 17 8591 8750 61 76 మరియు 8791.

విజయా ఇంజనీరింగ్ కాలేజి
అరండల్ పేట 10-వ లైను గుంటూరు-2
ఓవర్సీర్స్ - డ్రాఫ్ట్స్ మన్ కోర్సు
P. U. C., మెట్రిక్, S. S. L. C., or H. S. C. ప్యాసయిన విద్యార్థులు మాత్రమే అర్హులు. అనుభవజ్ఞులైన లెక్చరర్లుచే శిక్షణ ఇవ్వబడును.
ప్రాస్పెక్టస్‌కు 50 నయాపైసలు పంపండి. ప్రిన్సిపాల్.

ఫోను: 317 (గ్రాండ్) ట్యుటోరియల్
ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి
రైలుపేట, గుంటూరు
తరగతులు: B. A., B. Sc., B. Com., P. U. C., 7th Form, S. S. L. C., & Matric.
లాబరేటరీ - హాస్టల్సు కలవు
పునః ప్రారంభము మే 27, 1963
వివరములకు 25 న. పై. బిళ్లలు పంపేది
చతుర్వేదుల మల్లిఖార్జునరావు, ప్రిన్సిపాల్.

RADIO-ENGINEERING COURSE
(I. S. L. C.)
సెకండ్ క్లాసు సర్టిఫికేటు (I. S. L. C.) కోర్సునకు మంచిశిక్షణ యివ్వబడును. మంచి ప్రాస్పెక్టు రైల్వేలు, పోస్టు & టెలీగ్రాఫ్(టెలికమ్యూనికేషన్) సివిల్ సివియేషన్, స్టేట్ బ్రాడ్‌కాస్టింగ్, భారత్ ఎలెక్ట్రానిక్సు లిమిటెడ్, బెంగుళూరు, వగైరాలలో మా విద్యార్థులు ఉద్యోగులుగనున్నారు. 25సం॥ అనుభవముగల సంస్థలో మంచితర్ఫీదు ఇవ్వబడును. ఒక సంవత్సరము వృధా కాకుండా స్వానుకాని ఇంటర్మీడియట్, మెట్రిక్యులేటు విద్యార్థులు ప్రయోజనకరమైన మా కోర్సులో శిక్షణ పొందవచ్చును.
ప్రాస్పెక్టస్‌కు 50 న. పై. లు ఎం. ఓ. ఫోను: 86113
వి. ఎస్. రాజగోపాలన్స్ రేడియో ఇన్‌స్టిట్యూట్,
(ప్రభుత్వంచే గుర్తింపబడినది. స్థాపితము: 1938)
స్మిత్‌లేన్, మౌంట్‌రోడ్, మద్రాసు—2 (స్పెన్సర్స్ వద్ద)

ఒకరా! ఇద్దరా!
అందరిదీ ఒకే మాట — విద్యార్థుల విజయానికి రాచబాట;
రవి ట్యుటోరియల్ కాలేజి
బాలికా శాఖ 2 వ లైను | బ్రాడీపేట, గుంటూరు - 2. | బాలుర శాఖ 3 వ లైను
మెట్రిక్: ఎస్.ఎస్.ఎల్.సి., P.U.C., VII ఫారం, P.P.C క్లాసులు
ప్రత్యేక హాస్టళ్లు, లేబొరేటరీలు గలవు. అత్యంత సమర్థులైన అనుభవము గల అధ్యాపక బృందము. మా ఫలితాలు పూర్వ విద్యార్థులే మీకు సాక్ష్యం.
మీ సేవే మా లక్ష్యం! పునః ప్రారంభం: జూన్ 1
అనుభవజ్ఞులైన ఇద్దరు రిటైర్డు D.E.O. ల ఆధ్వర్యమున
"ఇంగ్లీషు మీడియం మెట్రిక్"
తరగతులు జూన్ 15 నుండి ప్రారంభము
III ఫారమువరకు చదివినవారిని 3 సం॥రములలో మెట్రిక్ పరీక్షకు పంపగలము. 30 మందికి మాత్రమే ప్రవేశము. హాస్టలు వసతి గలదు. స్టాండర్డు, క్రమశిక్షణ కావాలనుకునేవారి కిదీ మంచి సదవకాశము. వివరాలకు:
సి. వి. యస్. ధన్, M.A., ప్రిన్సిపాల్.

నిరపాయకరమగు శీఘ్రనివారిణి
మూలవ్యాధి
రక్తశంక మరియు పగుళ్లకు
Hadensa
The well-known German Ointment for piles, haemorrhoidal complaints, prurition, eczemas, rhagades, fissures, and anyone corrections. Three times daily, as well as before and after each defecation. Large Tube
హెడన్‌సా చికిత్స యవసరములేకుండా నెత్తురువడే మూలశంకలను త్వరితగతిని దురద తగ్గించి బాధనివారణ కలిగించి మురుచుకొనునట్లు చేయును. ప్రపంచ ప్రఖ్యాతమైన యీ ఔషధమందు దీర్ఘకాలిక మూలశంకలనుకూడా సంపూర్ణముగా నివారించును.
హెడన్‌సా సూక్ష్మముగ నువయోగించవచ్చును. బట్టలకు మరకపడదు. మీ వ్యాధి మూలశంకఅయితే అందుకు హెడన్‌సాయే తగినమందు. వేడే హెడన్‌సాను ఉపయోగించండి. మందు నువయోగించు పొదనము (సేన్యులా) ఆయింటుమెంటే లభించును. ఇప్పుడు భారత దేశములోనే తయారౌతుంది.
ఈ గుర్తుగంత ఏవరైనది.
హెడన్‌సా
DZ-1362 TG

సరిహద్దుసమస్యలపట్ల చైనా కపట పద్ధతులు

యుగోస్లావ్ కమ్యూనిస్టు నాయకుని ఖండన: లెనిన్ సిద్ధాంతాలకు పెకింగ్ ఎసరు

బెల్‌గ్రేడ్, మే 20: ఒక దేశంతో తనకువున్న సరిహద్దు తగాదాను ఒక కమ్యూనిస్టు దేశం సాయుధ బలప్రయోగంతో పరిష్కారం చేసుకుందామనిపూనుకోవడం సోషలిజం ఎన్నడూ కాజాలదని, అది కృత్రిమ సాహసోపేతమైన జాతీయ బూర్జువా విధానం మాత్రమే అవుతుందని యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం సభ్యుడు శ్రీ వెల్కో వ్లాహోవిచ్ నిన్న చైనాను, చైనా విధానాలను విమర్శిస్తూ అన్నారు.

భారత-చైనా సరిహద్దులగదా సమస్యను గూర్చి పేరుపెట్టకుండా వ్యాఖ్యానిస్తూ, "సామ్రాజ్యవాద సార్వభౌమత్వం సమస్యలు జాతీయవాద సార్వభౌమత్వ సిద్ధాంతుల ఘాటుగా పరిష్కారంకావు" అన్నారు.

సరిహద్దు సమస్యలపై చైనా అనుసరిస్తున్న పద్ధతి లెనిన్ సిద్ధాంతాలకు పూర్తిగా వ్యతిరేకంగా వున్నదని ఆంటూ శ్రీ వ్లాహోవిచ్ ఇంకా ఇట్లా అన్నారు: "చైనా నాయకులు లెనిన్‌ను తరచుగ దూషిస్తూవుంటారు. కాని సరిహద్దుల సమస్యపై ఆయనను ఉదహరించడం లేదు. అక్కడ ఆయన వారికి రుచించలేదు. ఈ సరిహద్దు సమస్యలపై లెనిన్ వ్రాతలు చాలా స్పష్టంగావున్నాయి. సిద్ధాంత భాగంలోనే కాకుండా, ఆచరణభాగంలో గూడా ఎట్లా నడుచుకోవలసి వుంటుందో ఆయన కుండ బద్దలుకొట్టినట్లు వ్రాశారు.

ఇండోనీసియాలో చైనా వారిపై అల్లర్లు

విదేశీవర్గాల ప్రోత్సాహం కలదని సోకర్నో ఆరోపణ

జకార్తా, మే 19: అధ్యక్షుడు సోకర్నో చైనీయులపై ఇండోనీసియనులు సాగిస్తున్న దుర్మార్గాలను నిశితంగా ఖండిస్తూ, ఈ చర్యలను విదేశాలకు చెందిన విచ్ఛిన్నవర్గాలు రెచ్చగొడుతున్నవని ఆరోపించారు.

అఖిల ఇండోనీసియా మహిళా సభలో శ్రీ సుకర్నో ప్రసంగిస్తూ జాతివివక్షతను పాటించే ఇండోనీసియనులు అభివృద్ధి నిరోధకులు కాగలరని, అలాంటివారిని తుడిచిపెట్టడం జరుగుతుందని కూడా హెచ్చరించారు. ఈ మధ్య జరిగిన సంఘటనలు ఇండోనీసియా ప్రతిష్టకు భంగం కలిగించిన వన్నారు.

కొన్ని విదేశశక్తులు తమను తొలగించడానికైనను, చివరకు హత్యచే - లనే ప్రయత్నం కూడా చేశాయని, ఇక ఇప్పుడు జాతివిభేదం తెచ్చిపెట్టాలని చూస్తున్నవని కూడా ఆరోపించాడు.

అధ్యక్షుడు సోకర్నో ఇలా చెబుతూనే ఇండోనీసియా చైనీయులకు హెచ్చరికచేస్తూ, వారు తమ పరివార ప్రభావాలకు సర్దుకు పోవాలని, ఇండోనీసియా విప్లవ విజయానికిగాను ఇండోనీసియా పౌరులతో చేతులుకలిపి కృషి చేయాలనికూడా కోరారు.

నేపాల్ ప్రాంతాల ఆక్రమణ వార్తలు

నిజంకాదని ప్రకటన

న్యూఢిల్లీ, మే 19: నేపాల్‌లోని కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించిందన్న వార్తలను "నిరాధారమైనవని" గాను "ఉత్తేజితమైనవి" గాను నేపాల్ రాయబార కార్యాలయం నేడు అభివర్ణించింది.

"ఆపాహాలను గందరగోళాన్ని లేవదీయాలనే అభిలాషతో యీ వార్తలు కల్పించబడ్డాయని యీ కార్యాలయం పేర్కొన్నది.

అన్యదేశాలచేతను నాయమైనదిగా ప్రకటించబడిన నేపాల్, చైనా సరిహద్దు ఒడంబడికలూ ఉభయదేశాల సంబంధాలను పరిష్కరిస్తాయనీ, ఒకవేళ ఒడంబడిక అశయమైన సమ్రాప్తానికి, మంచి పొరుగుకు ప్రతిబంధకంగా ఉండే చర్య ఒదీ జరుగలేదనీ నేపాల్ రాయబార కార్యాలయం తెలిపింది.

ఇటువంటి కాతాదారులు ఘనతను గ్రహింపజేస్తారు

ఈమెకు నిలకడైన ఉద్యోగం కుదిరింది. మా దగ్గరి క్రొత్త సేవింగ్స్ బ్యాంక్ అకౌంటుకి ఆమె గర్విస్తుంది. ఇటువంటి బ్యాంకింగ్ అలవాటు ఆమెకు పెరిగి అయిన తరువాత ఎంతో సహకరిస్తుంది మీ సంపాదనలను కూడా జాగ్రత్త పెట్టడానికి గర్విస్తున్నాము. సమీపంలో I. O. B. బ్రాంచీలో సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ఎందుకు ప్రారంభించకూడదు?
ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: మద్రాసు
(ఇండియాలోపల మరియు సౌత్ ఈస్ట్ ఏషియాలోపల ప్రతి ముఖ్య పట్టణంలోను బ్రాంచీలు ఉన్నాయి.)
గి. ఎ. మృత్యుంజయ్. చీఫ్ మేనేజర్ ఎస్. ఆర్. V. అరమ్, అసిస్టెంట్ మేనేజర్

టెండరు నోటీసు నెం. 35

(ప్రాజెక్టు ఇంజనీరు, సింథటిక్ (డ్రగ్స్) ప్రాజెక్ట్, హైదరాబాద్ (ఆ.ప్ర.) వారి యీ క్రింద వివరించిన పనులు చేయుటకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. డబ్ల్యు. డి సి.పి.డబ్ల్యు.డి., రైల్వేలు, ఎం.ఇ.ఎస్. వగైరాలయందు రిజిస్టరైన I వ తరగతి కంట్రాక్టర్లనుండి మరియు ప్రఖ్యాత పరములనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు సమారు మొత్తం	చెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము	సేల్స్‌టాక్సులో లోపం/ఎం.ఓ.గా చెల్లించవలసిన టెండర్ డాకుమెంట్లు ఖరీదు	పనిపూర్తి కావలసిన కాలము
		రు.	రు.	రు. పై.	
1.	సింథెటిక్ (డ్రగ్స్) ప్రాజెక్ట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ వద్ద ఫ్యాక్టరీఆవరణలోకాంటీను బ్లాకు నిర్మాణం (రీకాల్)	1,73,400	4,335	10.20	8 నెలలు
2.	ఫ్యాక్టరీ ప్రాంతమందు నిల్వయుంచబడియుండు బ్లాన్షెడ్ రాళ్ళనుండి 1½" గేజ్ మరియు ¾" గేజ్ గ్రనైట్ మెటల్ వగులగొట్టి సరఫరా	60,000	1,500	6.12	5 నెలలు

1. టెండర్లు 10-6-1963 తేది సా॥ 3-30 గంటలవరకు అందుకొనబడును.
2. టెండర్లను ఈ క్రింది నంతకముదారునివే 10-6-1963తేది సా॥ 4 గంటలకు తెరువబడును.
3. అయిటమల షెడ్యూల్సు, స్పెసిఫికేషను వగైరాలతోనున్న టెండరు ఫారములు 20-5-1963 వ తేది నుండి 31-5-1963 వ తేదివరకు ఉ॥ 10 గంటల మొదలు సా॥ 3-30 గంటలవరకు ఆఫీసువనిచేయు దినములలో విక్రయింపబడును. టెండరు డాక్యుమెంట్లకై చెల్లించిన విలువ తిరుగజమరాదు.
4. తమ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేయువారుమాత్రమే ఈ పనికి టెండర్లు పెట్టుటకు అర్హులు.
5. ఎం.డి.ఎస్.ఎస్./మద్రాసు హైవేస్ మాన్యుయల్ ప్రకారము పనులు జరుపబడును.
6. పని యిచ్చిన (7) దినములలోగా ప్రాజెక్టు అధికార్లు పూర్తిచేసిన అగ్రిమెంటు బాండుమీద నంతకముచేసి, విజయముపొందిన కంట్రాక్టరు అగ్రిమెంటు చేసికొనవలెను.
7. ఎర్నెస్టుసొమ్ము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో "ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" ఖాతాకు చెల్లించవలెను. పైపేరున బ్యాంక్‌డ్రాఫ్టులు కూడ అంగీకరింపబడును. కాని చెక్కులు తీసికొనబడవు.
8. కంట్రాక్టరులు తమ రిజిస్ట్రేషను ప్రూఫులను చూపగోరినచో చూపవలెను.
9. ఇతర ప్రాంతములనుండి టెండరు డాక్యుమెంట్లు తెప్పించుకొనగోరు కంట్రాక్టరులు, తగిన వ్యవధి ఉండేట్లుగా దరఖాస్తుచేయవలెను. పోస్టులు ఆలస్యములకు యీ ఆఫీసు జేషన్ యేమాత్రము జవాబుదారి వహించదు.
10. కంట్రాక్టర్లు పై రెండు పనులకు లేక ఒక్కొక్క పనికి వేరువేరుగా కొటేషన్లు తెలుపవచ్చును.

9-5-1963. "గాంధిభవన్," హైదరాబాద్-పి. పి. | ఫార్ ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిమి (టి. వీరనాథ్ రాయ్) ప్రాజెక్టు ఇంజనీర్.

'అనాసిన్'
నొప్పి నివారణకు
చాలా మంచిది
ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును
నొప్పిని పోగొట్టును
జ్వరమును తగ్గించును
నరములను శమనపరచును
నీరసమును తొలిగించును
మందులలో గూడియున్న అనాసిన్ అధిక బాధా శక్తిని సమకూరుస్తుంది మరియు అది అన్ని విధములైన నొప్పులకు చాలా మంచిది... తల నొప్పులు, జలుబులు, పన్ను నొప్పి, వాళ్లనొప్పులు. అనాసిన్ జ్వరమును తగ్గించుతుంది కూడా, నరముల పోట్లను శమన పరచి, నీరసమును పోగొట్టుతుంది. జ్ఞాపకముంచుకోండి, రెండు బిళ్లలు అనాసిన్ అత్యుత్తమ నొప్పి నివారిణి.



2 బిళ్లలు ధర 13 న.పై. మాత్రమే
Registered Users: GEOFFREY MANNERS & CO., LTD.

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ వైశాఖ బహుళ చతుర్దశి

1963 సం॥ మే 22 బుధవారం

చతుర్దశి వ. 1-10 భరణి వ. 3 33 వర్జ్యం రా. 2-8 ల 3-33 కు.

బ॥ అమావాస్య మే 23 గురువారం గు॥ అమావాస్య వ 9-30; కృత్తిక వ. 12-43 వర్జ్యం రా. 2-59 ల 4-25 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరపర యుత్రియము తన మనంబునకగు దా
ఒరులకు నవి సేయుటునికి
పరాయణము పరమధర్మవభముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ వైశాఖ బహుళ చతుర్దశి బుధవారం

వ్యవసాయరంగం

రాష్ట్రాలలో వ్యవసాయ రంగంలో పనులు ఎట్లా సాగుతున్నాయో సమీక్షించడానికి ప్రణాళికా సంఘం, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ వారు కలిసి పరిశీలక బృందాలను నియమించారు. ఈ బృందాలను నియమించడానికి కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ముందు అంతగా సుముఖభావం చూపలేదు; కాని తర్వాత ఆమోదించింది. వ్యవసాయ రంగంలో తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో పనులు తృప్తికరమైనంతగా సాగలేదని ఒక్క ప్రణాళికా సంఘమేగాక, ప్రపంచ బ్యాంకు పరిశీలక బృందంకూడా అభిప్రాయపడ్డది. ఈ రంగంలో అధికోత్పత్తి కృషి ఎందుకు మందగించి జరుగుతున్నదో పరిశీలించి కార్యక్రమ నిర్వహణలో లోపాలేవైనావుంటే తొలగించుకొని, సుష్ఠుగా కార్యక్రమాన్ని అమలు జరుపుకోవలసిన అగత్యంఏర్పడుతున్నది. కాబట్టే కేంద్ర ఆహార వ్యవసాయశాఖ వారు కూడా ముందు కొంత గుర్తించినా, తర్వాత ఈపరిశీలనకు ఆమోదించక తప్పిందికాదు.

ఇప్పుడు ఈ పరిశీలక బృందాలు ఆంధ్ర, అస్సాం మొదలైన కొన్ని రాష్ట్రాలలో పర్యటించాయి; వ్యవసాయ రంగం పరిస్థితులను పరిశీలించాయి. ప్రాథమిక నివేదికలు అందజేసినట్లు కూడా తెలుస్తున్నది. వీటిని బట్టి ఆయా రాష్ట్రాలలో వ్యవసాయ రంగంలో ఎంత అవ్యవస్థ ఏర్పడివున్నదో విశదమవుతున్నది. ఇప్పుడు పంటలు అధికం కావడం లేదంటే, వ్యవసాయ రంగంలో స్తబ్ధత ఏర్పడిందంటే అందుకు రైతులం నేరం ఏమీ లేదు. ప్రభుత్వ శాఖలలోను, వాటికి అనుబంధంగా పని చేస్తున్న వ్యవస్థలలోను లోపం వుండి ఈ పరిస్థితి ఏర్పడి వుంటుంది. రైతులకు కావలసిన సామగ్రి వారికి అందకుండడం లేదని నివేదిక వెల్లడిస్తున్నది. అసలు అందుతున్నాయి గదా అని వాదించి లాభంలేదు. అదనుతప్పి కురిసినవర్షం కూడా పంటకు హానికరంగా పరిణమిస్తుంది; ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించినట్టు లేదు. మరి రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ధోరణిలో పనిచేస్తుంటే కేంద్ర ప్రణాళికా సంఘం ఇంతవరకు ఏమిచేస్తున్నదో తెలియదు.

ఇప్పుడు ఏర్పడిన ఈ పరిస్థితికి కారణాలుమాత్రం పరిశీలక బృందాల ప్రాథమిక నివేదికల ద్వారా తెలుస్తున్నవి. అసలు కారణాలేమిటో తెలియడంలేదు. అధికారంలోవున్న పార్టీలోని అంతరంగిక విభేదాలుకూడ కొంతవరకు ఇందుకు కారణం కావచ్చు. కాని అన్నింటికంటే ముఖ్యమైంది ప్రణాళికా పద్ధతి. అభివృద్ధి కార్యక్రమాలను ఏ విధంగా అమలు జరపాలో, వాటి అమలుకు ఏయే పద్ధతులు అనుసరిస్తే బాగుంటుందో రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియకపోవడం అనే చెప్పవలసివుంది. ఈ దోషం రాష్ట్రాలలోనే కాదు కేంద్రంలోకూడా వుంది. ఒక పని జరగాలి అంటే ప్రభుత్వంలోని వివిధ శాఖలు కలిసి పని చేస్తేనేగాని అది నెరవేరదు. దేశంలో సర్వత్రా ఈ కలసి పనిచేయడమే కన్పించడంలేదు. పైగా కార్యక్రమాలు అమలు జరిపేందుకు వ్యవసాయంతో అంతగా సంబంధంలేని, ఆ సమస్యల విషయం అంతగా తెలియని ఉద్యోగులను నియమిస్తుంటారు. ఇది సమాజ వికాస కార్యక్రమంపట్ల బాగా స్పష్టపడుతున్నది. ఈ కార్యక్రమం (అమలు జరపడంలో లోపాల కారణంచేత) ఆశించిన సత్ఫలితాలను ఇవ్వలేకపోతున్నది. ఇట్లా దేశంలో అధిక సంఖ్యాకులకు సంబంధించిన ప్రధానమైన ఆహార స్వయం సమృద్ధి సాధన కార్యక్రమం దాదాపు విఫలమైందంటే, అసలు మన ప్రణాళికా కార్యక్రమమే విఫలమైనట్లు భావించవలసివస్తుంది.

ఇప్పుడు ఈ కార్యక్రమాలను అమలు జరపడంలో ఎదురవుతున్న లోపాలను తొలగించుకోవాలంటే ఏమి చేయవలసి వుంటుందో ఆలోచించుకోవాలి; వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగకపోతే అన్నిరంగాలలోను అభివృద్ధి దెబ్బతిన్నట్లే అవుతుంది. ఇప్పుడు పరిశీలకబృందాలు తమ పనిని ఇంకా పూర్తి చేయలేదు. గనుక వారు ఈ అదనులోంచి బయటపడ్డానికి ఏమి సిఫార్సులు చేస్తారో తెలియదు. కాని ఒక్క విషయం మాత్రం స్పష్టం. ఏ ఇతర కార్యక్రమం అమలు విషయంలో నైనా కేంద్రీకరణం వల్ల పనిజరగవచ్చు గాని, వ్యవసాయరంగంలో జరగదు. ఇక్కడ ప్రణాళిక అమలుకు సంబంధించి కూడా అధికార వికేంద్రీకరణ జరగాలి. రైతుసమస్యలతో రైతు జనంతో నిత్య సంబంధం వుండే అధికారులకు ఇప్పటికన్నా ఎక్కువ అధికారాలు వుండాలి. అంతేగాక ఎప్పటికప్పుడు ఏ కార్యక్రమంవల్ల ఎంత ఫలితం చేకూరివచ్చిందో తేల్చుకుంటూ వుండాలి. అట్టి పరిశీలనవల్ల తేలిన లోపాలను అప్పటికప్పుడే తొలగించేందుకు కృషి చేయాలి.

చెస్టర్ బౌల్స్

జూలై 17 న న్యూఢిల్లీకి రాక

వాషింగ్టన్, మే 20: భారత దేశానికి అమెరికా రాయబారిగా నియమింపబడ్డ శ్రీ చెస్టర్ బౌల్స్ తనపదవిని స్వీకరించటానికి జూలై 17వ తేదిన న్యూఢిల్లీ చేరుకు వారనీ నేడు అమెరికా రక్షణశాఖాధికారులు వెల్లడి చేశారు.

జూన్ 20 వ తేదిన వారు శాన్ ఫ్రాన్సిస్కో నుండి నౌకలో కరాచీకి బయల్దేరివెళ్తారు.

నేడు న్యూఫౌండ్‌లాండ్‌లో ఒక సాంఘిక సంక్షేమ సభలో మాట్లాడుతూ శ్రీ బౌల్స్ తమ పదవిని స్వీకరించటానికి ఎంతో ఆసక్తితో వున్నామని వెల్లడి చేశారు.

నైనా దాడితో భారత్ ఆత్మ పరిశోధనకు గురి అయిందని ఈ తరుణంలో భారత్ ముఖ్యంగా తన రక్షణ నిర్మాణాలతోపాటు సామరస్యం, రవాణా, విద్యుచ్ఛక్తి తదితర రంగాల అభివృద్ధికి కూడా కృషిచేయవలసి యున్నదని వారు తెల్పారు.

టారిఫ్ తగ్గింపులు:

ఉమ్మడి విపణి సామరస్య సూచనలకు అమెరికా నిరాకృతి

జనీవా, మే 20: కెనెడీ తలపెట్టిన సంప్రదింపుల పథకంకింద వాణిజ్యసుంకాల తగ్గింపు విధానాలకు ఉమ్మడి విపణి ప్రతిపాదించిన సామరస్య సూచనలు అమెరికా ప్రతినిధివర్గానికి ఆమోదయోగ్యంకావని అమెరికన్ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

వచ్చే సంవత్సరం ప్రారంభం కావలసివున్న యూ కెనెడీ సంప్రదింపులు, 50 శాతంవరకు తగ్గించాలని కోరుతున్నాయి. రెండు రోజులక్రితం జరిగిన ఉమ్మడి విపణి దేశాలు అమెరికన్లు పెట్టిన షరతులను తిరస్కరించాయి.

ఉమ్మడి విపణి నేడు సామరస్య ప్రతిపాదనలను సమర్పించింది.

సమర్థనీయం లేని సుంకాలను సమానంగా తగ్గించటానికి యూరోపియన్ "ఆరు" రాజ్యాలు అంగీకరించాయి. ఇతర సుంకాలను వ్యవహరించటానికి ప్రత్యేక నిబంధనలు అవసరమని యూ 'ఆరు' కోరాయి.

ఈ మార్పాన్ని పట్టిన జర్మన్ ఆర్థిక మంత్రి ఆచార్య శ్రీ ఎడ్విగ్ ఎర్హార్డ్ తూర్పారపట్టి అధ్యక్షుడు కెనెడీ వ్యాపార ప్రతినిధి శ్రీ క్రిస్టియన్ హార్టర్‌కు ప్రతిపాదించారు.

ఉమ్మడి విపణి నుండి 25-30 శాతానికి, అమెరికా దేశాలు 80 శాతం నుంచి 70 (నూన్యం)కి మారుతూ కండే అమెరికాదేశాలకు మధ్యగల అంతరాలను విచ్ఛిన్నం చేయటానికి 'ఆరు' దేశాలు ఆసక్తిగా ఉన్నాయి.

ఈ ప్రతిపాదనలు తమ ప్రతినిధి వర్గానికి సంతృప్తికరంగాలేదని అమెరికా ప్రతినిధి చెప్పారు.

భాగ్యవంతమైన పారిశ్రామిక దేశాలు ముఖ్యంగా ఉమ్మడి విపణిదేశాలు ప్రదర్శించిన వైముఖికి ఆయుధదేశాలకు చెందిన అనేకమంది ప్రతినిధులు ఆసంతృప్తి ప్రకటించారు.

ఈ కార్యక్రమంలోని అధికభాగాలపై ఆ దేశాలు అంతిమ లక్ష్యాలను మాత్రమే పేర్కొనాలనీ గాని తుదిచర్యకు అవసరమైన సముచిత పద్ధతిని కాదనీ యూ దేశాలు పేర్కొన్నాయి.

న్యూఢిల్లీ, మే 20: భారతదేశంలో పారిశ్రామిక పెట్టుబడులు అమ్మవేసేందుకు మరో 8 వేల ఉన్నుల కాగితాన్ని స్వీడన్ భారత్‌కు బహూకృతిచేసింది.

కొత్తకంపెనీలు

దక్షిణ మండలానికి అగ్రస్థానం లభ్యం

న్యూఢిల్లీ, మే 20: ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో కూడిన దక్షిణ మండలం ఇదివరలో మిగతా మూడు మండలాలకన్నా పారిశ్రామికంగా వెనుకబడివున్నప్పటికీ ఇప్పుడు కొత్త కంపెనీల విషయంలో మిగతావాటిని వంచింది. 1962-63 లో దక్షిణ మండలంలో నమోదు చేయబడిన కొత్త కంపెనీల సంఖ్య 395. తూర్పు మండలం, ఉత్తర ప్రాంతాలలో నమోదైన కంపెనీల సంఖ్య వరుసగా 588, 371, 343.

1962-63 లో రు 258 కోట్ల పెట్టుబడితో 1497 కొత్త కంపెనీలు నమోదయ్యాయి. 1961-62 లో రు 325 కోట్లు పెట్టుబడితో 1614 కొత్త కంపెనీలు నమోదయ్యాయి.

రాష్ట్రాలవారీగా చూస్తే కొత్త కంపెనీలు అన్నిటికన్నా ఎక్కువగా నమోదైన రాష్ట్రం పశ్చిమబెంగాల్. తర్వాత స్థానాలు మహారాష్ట్ర, ముద్రాసు ఢిల్లీలకు వచ్చాయి.

ఈ వివరాలను కంపెనీ వ్యవహారాల పరిశోధన, గణాంక విభాగం వెల్లడిచేసింది.

అమ్రోహా ఉప ఎన్నికలో అక్రమాలు

ఆచార్య కృపలానీ ఆరోపణలు

లక్నో, మే 20. అమ్రోహా పార్లమెంటరీ నియోజకవర్గంలో నిన్న పోలింగ్ సందర్భంగా పోలింగ్ యంత్రాలలో యాత్తు "స్వతంత్ర పోయింద"నీ, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు వచ్చివుండటంచేత ప్రభుత్వోద్యోగులు "నిష్పక్షపాతులు" దురాదాలను విరోధించలేక పోయారనీ, ఆచార్య జె. బి. కృపలానీ నేడు ఇక్కడ ఆరోపించారు.

ఆ నియోజకవర్గంనుంచి జరిగిన ఉప ఎన్నికలో ఆచార్య కృపలానీ, కేంద్ర విద్య పరిపాలన, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ పాషీద్ మహమ్మద్ ఇబ్రహీమ్, మరో అరుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీచేశారు.

"ఎప్పుడు చూసినా 20 మందికి తక్కువ కాకుండా మంత్రులు కనిపించేవారు. రైల్వేల ఉపమంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ అజ్మాయిషీ అంటఅమోహాలోనూ, ఉత్తర ప్రదేశ్ రవాణా మంత్రి శ్రీ ముజాఫర్ హుసేన్ అధ్యక్షత్రింద సంభాల్ నియోజక వర్గంలో ఒక ప్రాంతంలోనూ ఈ ఉపఎన్నిక కార్యక్రమం కొనసాగింది. అంతేకాక ఉత్తర భారతం నలుమూలలనుంచి ముస్లిం మతాధికారులు అక్కడకు వచ్చారు. ప్రవారం చాలామంది ముస్లింలకు, నిమ్నజాతులవారికి పరిమితమైంది. నెహ్రూ మీద హిందువుల పంగనామం పట్టించుకున్నవారు అట్టేమందిలేరు" అని శ్రీ కృపలానీ పత్రికా విలేకరులగోష్ఠిలో తెలియజేశారు.

"మేము మా కార్యకర్తలను గట్టిగా హెచ్చరించి ఉండకపోతే కేవలం మత ప్రవక్త పాదవ్యంలోకి వచ్చి, మత కలహాలు సృష్టించి ఉండేవి. ముస్లింలలో అధికశాతంమంది మత జాడ్యం శోకినా, అందరికీ శోకక పోవడం శుభసూచకం. నా వెంట ఉన్న ప్రతి ముస్లిం మతదోహిగా బహిరంగసభలలో తెగనాడాడు" అని కూడా ఆయన తెల్పారు.

జనసంఘం తమకు తోడ్పడిందన్న ఆరోపణను ఆచార్య కృపలానీ ఖండించారు. చెదురుమదురుగా ఒకరిద్దరు జనసంఘం కార్యకర్తలు నాకు తోడ్పడ ఉంటే తోడ్పడ ఉండవచ్చు. అంతేగాని ఆ పార్టీ అధ్వర్యాన ఒక్క సభకూడా ఏర్పాటు కాలేదు." అని ఆయన వివరించారు.

కొన్నిచోట్ల సంభవించిన సంఘర్షణలను ప్రస్తావించి, "ఈ సంఘర్షణలలో మా కార్యకర్తలలో ఐదుగురికి తీవ్రగాయాలు తగిలి ఆస్పత్రులలో చేశారు. కాంగ్రెసు కార్యకర్తలలో ఒక్కరు కూడా ఆస్పత్రులలో చేరలేదు. ఇరువురి విమర్శలకు చేందుకు ఈ ఉదాహరణ ఒక్కటి చాలు." అని శ్రీ కృపలానీ తెల్పారు.

రష్యా నౌకాబలం

వాషింగ్టన్, మే 20: అమెరికా తర్వాత నౌకాబలంలో రష్యానే పేర్కొనవలసి వుంటుందని ఐరోపా పర్యవేక్షణాధికారి జనరల్ కేమ్ కిమ్మిట్టర్ అన్నారు. రష్యా నౌకాబలంలో శక్తివంతమైనది బలాంతర్గామి బలం అని కూడా ఆయన అన్నారు.

జయప్రకాశ్



శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు దారతదేశంలోను, విదేశాలలోను కూడ సమర్థుడైన నాయకుడని పేరు ఉన్నది. ఆయన సాంఘిక దృష్టిని వివరిస్తున్న యీ వ్యాసాన్ని 61 వ జన్మదినోత్సవ సందర్భంలో (25-న) ప్రచురిస్తున్నాము..

"కుర్రతనంలో ఉన్నప్పుడు కమ్యూనిస్టు సిద్ధాంతాలను పార్శ్వంచకపోవడం మనిషిలో ఏదో లోటున్నట్టు సూచిస్తుంది. పెద్దయిదిగిన తర్వాత కూడ కమ్యూనిస్టు పద్ధతులను అవలంబించడం మనిషిలో ఏదో ప్రమాదకరమైన లోటు ఉన్నదన్నమాటే." ఈ మాటలు ఎవరు అన్నారో తెలియదు గాని అందులోని భావం మాత్రం అక్షరాలా సత్యం. దీనికి ప్రత్యక్ష నిదర్శనం శ్రీ జయప్రకాష్ నారాయణ్. మొదట కమ్యూనిజం ఆయనను ఆకర్షించింది. దాని అవలంబన గమనించేసరికి దానిమీద ఆయనకు ఏవగింపు కలిగినది.

శ్రీ నారాయణ్ 1902 సం. అక్టోబర్ 11 నాడు బీహార్‌లో జన్మించారు. ఆయన విద్యార్థి దశలో ఉన్నప్పుడు గాఢమైన దేశభక్తి చూసి, బెంగాల్‌లోని విప్లవకారుల పక్షంలో చేరారు. 1920 లో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించినప్పుడు ఆయన ఉత్సాహం ఉవ్వెత్తున లేచినది.

1922 లో శ్రీ జయప్రకాష్ చదువుకై అమెరికావెళ్లి 1929 వరకు అచ్చట ఉన్నారు. అచ్చట విద్యార్థి ఆయనలో చదువుతున్నప్పుడు కొందరు తేజోవంతులైన తోటి విద్యార్థులతోపాటు రష్యా యొక్క కమ్యూనిస్టు సిద్ధాంతాలను ఆమోదించారు. ఈ సిద్ధాంతాలను అవలంబిస్తే గాంధిగారు పద్ధతులవలన కంటె ఎక్కువ త్వరితంగా స్వతంత్రం లభిస్తుందని ఆయన ఉద్దేశ పడ్డారు.

1929 సంవత్సరాంతంలో శ్రీ జయప్రకాష్ భారతదేశానికి మరలివచ్చారు. అప్పటి రాజకీయ వాతావరణం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు అనువుగా లేదని ఆయన గ్రహించారు. 1930 లో గాంధిగారు ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించారు. జయప్రకాష్ కూడా పనిలోనికి దూకారు. కాని హిందూదేశంలోని కమ్యూనిస్టులు ఈ సమరంలో ఎక్కడా ముందడుగు వెయ్యలేదు. పైగా, నిన్నవాత్మకంగా ఉన్నారేమో అంటే అదీ కనబడలేదు. పైపెచ్చు యూ జాతీయోద్యమాన్ని అప్పటి కమ్యూనిస్టులు ఖండించారు. గాంధిగారిని పెట్టుబడిదారుల బంటు అని తూలనాడినారు.

భారతదేశపు కమ్యూనిస్టుల నడవడిక శ్రీ జయప్రకాష్ నారాయణ్‌కు ఆశ్చర్యం కల్గించినది. ఇది అటుండగా రష్యాలో స్టాలిన్ చేలలు అంతకన్న నిరాశ కల్గించినవి. స్టాలిన్ తన ఎదుటిపక్షం వాళ్లను చంపించేయ్యడం, జర్మనీలో హిట్లర్‌ను ఎదిరిస్తున్న సోషలిస్ట్ డెమోక్రాట్లను హతమార్చడం ఆయనకు కిట్టలేదు.

భారతదేశపు జాతీయ కాంగ్రెసు వలనే స్వతంత్రం సిద్ధించే అవకాశం ఉన్నదని శ్రీ నారాయణ్ తెలుసుకొన్నప్పటికీ, సాంఘికంగాను, ఆర్థికంగాను కాంగ్రెసు సంస్థకు ఉన్న ఉద్దేశాలు అస్పష్టంగాను అసంతృప్తికరంగాను ఉన్నవని ఆయన అభిప్రాయపడ్డారు. కావునే 1934 లో కాంగ్రెసు సోషలిస్టుపార్టీ అను పేర వేరొక వర్గాన్ని ఆయన స్థాపించారు.

"మనయొక్క పరమోద్దేశం ప్రజాబాహుళ్యానికి రాజకీయంగాను, ఆర్థికంగాన స్వతంత్రం కల్గించడం, వాళ్లకు సంతోషం సంపద కల్గించడం, వాళ్ల అభివృద్ధికి అనిరోధకమైన అభివృద్ధికి అవకాశం కల్గించడం అయితే, సోషలిజం అవలంబించడం తప్ప మరొక మార్గం లేదు.

హిట్లర్ జాత్యహంకారం ఉన్న రోజులలో స్టాలిన్ ఇతర దేశాలలో ఉన్న కమ్యూనిస్టు పార్టీలకు దేశీయ ఉత్పాతంతో మెలగవలసినదిగా ఉత్తరువు జారీచేశాడు. అప్పుడు భారతదేశపు కమ్యూనిస్టులు హఠాత్తుగా కాంగ్రెసుపార్టీలో దాందవ్యం కలుపుకోవడానికి ప్రయత్నించారు. అప్పటికి కూడా శ్రీ నారాయణ్ కమ్యూనిస్టు సిద్ధాంతాలపైన ఉండే మోజుచేత తద్వారా స్వాతంత్ర్యప్రాప్తి కలుగుతుందని ఆశించారు. తన అనుచరులైన లక్షోప మెహతా, మినూ మసానీలు వద్దని చెప్పినప్పటికి కమ్యూనిస్టులలో చేరారు.

అప్పటికి తెలిసి వచ్చింది శ్రీ జయప్రకాష్ నారాయణ్‌కు కమ్యూనిస్టులతో చేరడంవలన కలిగే నష్టాలు. ఆ విషయమై ముచ్చటిస్తూ ఆయన ఇలాగు అన్నారు:

"ఏ దేశంలోనైనా కమ్యూనిస్టు పార్టీ అనేది మాస్కోనగరానికి బంటు అప్పమాట. ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీ విశ్వాసం అంతా రష్యాకు, అర్థంలేని యింకెవరికైనా, మరొక పార్టీలో సంబంధం కలుపుగోవడం అనేది పరిస్థితుల వనుసరించి ఏ యిండ కాగాడుగు పట్టి చివరకు కమ్యూనిస్టు విప్లవం మాత్రమే కావనీ, అసలు మానవ సంఘం యొక్క పునాదిలోనే పెద్ద మార్పులు తావాలనీ ఆయన ఉద్దేశం. పాశ్చాత్యదేశాలలో అమలులో ఉన్నటువంటి ప్రజాస్వామ్యం భారతదేశానికి పనికిరాదనీ, భారతదేశం తన ఉనికిని సార్థక పరుచుకోవాలంటే వ్యవసాయికంగాను పారిశ్రామికంగాను అభివృద్ధి పొందడానికి తగిన ఆర్థికవ్యవస్థను ఏర్పాటు చేయుగల ఉత్పాదకమైన ప్రజాస్వామ్యం కావాలనీ ఆయన అభిప్రాయం.

వోట్లమీద ఆధారపడిన ప్రజాస్వామ్యంలో ఆయనకు నమ్మకంలేదు. అట్టి ప్రజాస్వామ్యంలో వ్యక్తులకు సంఖ్యాబలంగా మనిషి కొకవోటు వేసే హక్కుఉండడంతప్ప మానవ సముదాయంలో తాను ఒక ప్రాణి అనే గౌరవంలేదు.

ప్రస్తుత పారిశ్రామిక ఆందోళనలో మానవుల దుర్గతికి శ్రీ నారాయణ్ కోపగపడుతున్నారు. లక్షలకొద్ది జనం పెద్ద పట్టణాలలోనికి చేరడం, తమయొక్క వ్యక్తిత్వాన్ని చంపుకొని అనామకులుగా జీవించడం, పరిశ్రమాధికారులచేతులలో కీలుబొమ్మలుగా నైరాశ్యంతో కాలంగడపడం, ప్రకృతినుండి సంఘంనుండి వ్యక్తిత్వాన్నుండి విడిపడి మానవాదామన్న జీవనం గడపడం— ఇది ప్రస్తుత జీవిత పద్ధతి. ఇటువంటి పరిస్థితులనుండి మానవులను కాపాడి మానవ సంఘాన్ని పునర్నిర్మాణం చెయ్యాలని శ్రీ జయప్రకాష్ నారాయణ్ ఉద్దేశం.

ఈ పునర్నిర్మాణం ఏ విధంగా చెయ్యాలి అనేది శ్రీ జయప్రకాష్ ఇదమిత్థంగా చెప్పలేదు. ఆ విషయం పునరాలోచనీయం అని ఆయన వాదన. దేశగౌరవంకన్న వ్యక్తి గౌరవం ప్రధానమని ఆయనచేసే ఉద్బోధన క్రొత్తదికాదు. మను ధర్మశాస్త్రంలోను, కౌటుల్యుని అర్థశాస్త్రంలోను చివరకు గాంధీ టాగూరుల బోధనలలోను వ్యక్తికి తగిన మర్యాద ఇవ్వడమే పరమ ధర్మముగా చెప్పబడి ఉన్నది. అట్టి వ్యక్తిగతధర్మాన్ని హంగరీలోను టిబెట్‌లో అణచివేయబడుతున్న రోజులలో ఆ అన్యాయాన్ని భారతదేశం వక్కాణ గొంతెత్తి ఖండించినవారు శ్రీ జయప్రకాష్ నారాయణ్. ఆయనకు స్వాతంత్ర్యం అనేమాట రాజకీయాలకు చెందని మాత్రమేకాదు: "స్వాతంత్ర్యం అనేది మానవ జీవితం అంతటికీ వర్తించాలి— మానసిక స్వాతంత్ర్యం, ఆత్మస్వాతంత్ర్యం కూడ అందులో చేరినవే. అట్టి స్వాతంత్ర్య లక్ష్యంకొరకై ఎట్టి త్యాగమైనా చేయడానికి నేను సిద్ధం," అన్నారు శ్రీ జయప్రకాష్.

(పౌరం సర్వీస్.)

శ్రీ ఆనంద్ మోహన్

విక్రయం పన్ను సవరణ బిల్లు

సెలెక్టు కమిటీకి విన్నపాలు

హైదరాబాద్, మే 19: విక్రయం పన్ను బిల్లు పరిశీలక సంఘానికి నిన్న, నేడు వివిధ సంస్థలు తమ అభిప్రాయాలను తెలియజేశాయి. ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్య తరఫున పన్నుల ఉపసంఘం అధ్యక్షుడు శ్రీ రాజగోపాల్, ఉపాధ్యక్షుడు శ్రీరామారావు మార్వాడీ, కె. రోశయ్య, రామబ్రహ్మం, దేవతరాంమోహన్ రావు, బి. బంగారరాజు, బి. భీమయ్య, జి. మురళీరంగం, ధాన్యాలు నూనె వర్తకుల సంఘం తరఫున శ్రీ కె. సీతయ్యగుప్త, తదితరులు సెలెక్టు కమిటీకి విన్నవించారు.

నేడు ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్ల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య, కార్యదర్శి శ్రీ ఎ. వి. సుబ్బారావు, టి. గురుమూర్తి, జి. యనుమంతరావు, పి. సత్యనారాయణ, జి. వెంకట్రామయ్య ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్లు, రేపున, విజయవాడ, గుంటూరు బియ్యం వర్తకుల తరఫున, శ్రీ వై. రామబ్రహ్మం ఆంధ్రప్రదేశ్ మోటారు యూనియన్ కాంగ్రెసు తరఫున తమ సలహాలు, సూచనలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్య సెలెక్టు కమిటీ సభ్యుల గౌరవార్థం విందు చేశారు. కమిటీ సభ్యులలో శ్రీ టి. విశ్వనాథం గారు కూడా వున్నారు. సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ మార్వాడీ రామారావు సభ్యులకు స్వాగతము పలికారు.

"ఆహార ధాన్యాలపై విక్రయం పన్ను పద్యమైనంత తక్కువగా వుండాలని" ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్ల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటన చేశారు.

"ఆంధ్రప్రదేశ్ విక్రయం పన్ను చట్టము సరళం కావాలి వుండటం వివారకరము. సెలెక్టు కమిటీలో ప్రముఖులున్నారూటవాన్న పని. అయినా కల్లును జాగ్రత్తగా పరిశీలించవలసిందిగా వారిని కోరుతున్నాను. ఆహార ధాన్యాలపై విక్రయం పన్నును 3% నుంచి 4%కు హెచ్చించవలదని కోరుతున్నాను. 3% యే చాలా ఎక్కువ. ఆహార ధాన్యాలపై విక్రయం పన్ను హెచ్చింపు రాజ్యాంగ సూత్రము 286 (2)కు కూడా వ్యతిరేకముగా వుంది. పూర్తిగా మినహాయించుటకు సిద్ధముగాకపోతే ఆహార ధాన్యాలపై విక్రయంపన్ను సిద్ధమైనంత తక్కువగా వుండాలని పై సూత్రము చెపుతోంది" అని ఆ ప్రకటనలో వుంది.

శ్రీ దువ్వూరి శాఖామంత్రి తగినంత బియ్యం పుచ్చాయంటారు. ఈ సంక్లిష్ట పరిస్థితి తొలగితే తప్ప మిల్లర్లు, రైతులు పరిస్థితులు మెరుగు అవుతాయి. ఇప్పుడు కంట్రోళ్లు పెడితే ప్రజలు అంతా ఇబ్బందిపడవలసివస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే. కేంద్రము బియ్యం కోసము బియ్యము తీసుకుంటున్నందువలనైనా సంట తీసుకొనడానికి ఎల్లాంటి అవరోధము లేదు. పైగా తీసుకుంటామని హామీకూడా ఇచ్చారు.

మిల్లర్లు, రైతులమధ్య ఆపోహగూర్చి అడిగిన ప్రశ్నకు ఇలా సమాధానము ఇచ్చారు: "తమకు మిల్లర్లు తక్కువధర ఇస్తున్నారని రైతులు అనుకుంటున్నారు. కాని అది సరి కాదు, గత 7, 8 ఏళ్ళనుబట్టి చూస్తే ప్రభుత్వము నిర్ణయించినధరకు తక్కువ ఎప్పుడూ మిల్లర్లు ఇవ్వలేదు. అయితే అది రైతుకు గిట్టుబాటుధర అవునా కాదా అన్నది ప్రభుత్వము పరిశీలించవలసివున్నది. ధాన్యము ధరతోపాటు మిల్లర్లు అమ్మేబియ్యంధర ఎక్కువ మార్పునన్నదని రైతులు భావిస్తున్నారు. కాని సరాసరిగా మిల్లర్లుబస్తాకు రు 2.75లు పన్ను చెల్లించవలసివస్తున్నది. ఇదిపోతే మిల్లర్లకు నష్టే లాభము స్వల్పమే.

తెనాలి-విజయవాడ రైళ్లలో ప్రజల అగచాట్లు

అర్యా,

తెనాలి—విజయవాడల మధ్య ప్రయాణం డిల్లీ—కలకత్తా ప్రయాణాలకన్నా బాధాకరంగా తయారైనది. ఈ ఇరవైమైళ్ల దూరానికి వాల్గు, ఐదు గంటల పైచిలుకు పడుతుందంటే ఆశ్చర్యకరంగా ఉంటుంది. నేను కొందరు మిత్రులతో కలసి 9—5—63 రాత్రి విజయవాడలో, వాల్తేరు—మద్రాసు పాసింజరులో రాత్రి 8—24 ని. లకు ఎక్కాను. నా ప్రయాణం తెనాలి దనుకున్నా మాత్రమే! మా అందరి తెనాలి చేరునరికి నిశి రాత్రి 1 గంట 25 ని. నెల్లైనది. తిరిగి మరుసటిదినం ఆనగా 10—5—63 ఉదయం విజయవాడ పోనెంచి, తెనాలి రైల్వేస్టేషనుకు ఉదయం 7—40 కి చేరాను. మద్రాసు—వాల్తేరు పాసింజరు తెనాలి స్టేషనుకు చేరవలసిన పై ఉదయం 8 గం. లకు కాగా మధ్యాహ్నము 12—20 కి చేరింది. అది విజయవాడ చేరువరికి సా. 2—35 అయినది. దగ్గర ప్రయాణీకుల దుర్దశే ఇలా ఉంటే దూర ప్రయాణీకుల బాధలు ఏమి ఉన్నాయో? అని! పోనీ ఫలానా బండి ఎలా ఉన్నదని అడిగితే అచ్చితంగా ఇన్ని గంటలు లేటు—అని చెప్తారా అంటే అలా చెప్పరు. ఒక్క వర్యాయమే ఉన్నది ఉన్నట్లుగా చెబితే గాభరా అవుతారని కాబోలు అరగంట లేటు అని చెప్పి నారంభించి తుదకు ఆరు గంటలు లేటుగా తేలుస్తారు!

(తెనాలి) కె. రోశయ్య,
(రాష్ట్ర మిల్లర్ల సంఘ సంయుక్త కార్యదర్శి)

విజయవాడలో ఫిల్ము తారల ప్రదర్శనం

అర్యా,

16—5—63 రాత్రి 7 గంటలకువిజయవాడ పట్టణములో జాతీయ రక్షణ నిధికి కలెక్షనింపరాల ఉత్సవము జరిగినది. అందు 100 రూపాయలు వెంగల టిక్కట్లు కొన్నవారిని, టిక్కెట్టు తీసుకొని లోపలికి వెళ్లనుండగా పోలీసు అధికారులు నిర్లక్ష్యముగా వారిని I వ క్లాసు నుండి గెంటివేయుట నాకు విదారకరము కలిగించినది. ఈ ఉత్సవములు వందల రూపాయలు వెచ్చించి టిక్కెట్లు కొన్నవారి కంటే ఆఫీసర్లకు కారకు వారి కుటుంబములకు కొరకు జరిపించినట్లు పోలీసువారు తలంచినట్లు కనబడినది. గనుక రక్షణ కమిటీవారు ఇకనైనా పోలీసు వారిపై పూర్తి భారము వదలక జాగ్రత్త వహించమని మనవిచేయుచున్నాను.

ఒక పౌరుడు (బందరు)

మద్యనిషేధ పరిశీలకసంఘం

అర్యా!

కాంగ్రెసు ప్రభుత్వముల హయాంలో అమలు జరుపబడుతున్న మద్య నిషేధ కార్యక్రమ పరిశీలకు కేంద్ర ప్రభుత్వమువారు మద్యనిషేధ కార్యక్రమం అమలులో వుండే మంచిచెడ్డల పరి

ప్రజల ఓట్లతో ఎన్నికై, ప్రజలకు అన్యాయంచేసేవారికి పతనం తప్పదు

కరీంనగరంసభలో శ్రీసంజీవయ్య హెచ్చరిక

పరిపాలనలో కుల మతాభిమానప్రదర్శనము రాజ్యాంగ విరుద్ధమనిరఘురామయ్య స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 20

ప్రజల ఓటతో, ప్రజల అండతో అధికారములోకి వెళ్ళి, ఆతరువాత ప్రజాభిప్రాయానికి వ్యతిరేకముగా పరిపాలన చేస్తూ, స్వీయప్రయోజనాలకోసము ఎవరైనా ప్రయత్నము చేస్తే తీవ్రపరిణామాలు తప్పవు. పదవులలోవుండి భూములు, అస్తులు, బస్సులు, లారీలు, ఫియట్ కారులు సంపాదించుకునేవారు దేశద్రోహులు. ఈ బాపతువారు ఆఖరుకు ఎంతదిగజారి పోతారంటే ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను కూడా కించపరచేటట్లు మాట్లాడుతున్నారు. ఇది క్షమించరానిది. ఈ నీచప్రవృత్తిగల ప్రాణులను ప్రజలు ఒకకంట కనిపెట్టివుండాలి," అని కాంగ్రెసు అధ్యక్షుడు గతరాత్రి కరీంనగర్ సభలో సింహగర్జన చేశారు.

అదేసభలో పాల్గొన్న కేంద్రరక్షణ వుత్పత్తి శాఖమంత్రి శ్రీ కొత్తరఘురామయ్య మతముపై ఆధారపడిన ప్రభుత్వాలకంటే, కులంపై ఆధారపడిన ప్రభుత్వాలు మరింత ప్రమాదకరమనీ, కులాన్నిబట్టి పరిపాలనా వ్యవహారాలు జరపడము రాజ్యాంగములో ప్రసాదించబడిన సమాన హక్కులు, సమాన అవకాశాలనే సూత్రాలకి పూర్తి వ్యతిరేకమనీ హెచ్చరించారు. బంధువులకు, బావమరుదులకు, మేనమామలకు, పినల్లుళ్లకు, అల్లుళ్లకు, అల్లుళ్లకుకూడా పదవులు చేసే ప్రజావ్యతిరేక విధానాన్ని సరూపముగా నిర్మూలించనిదే దేశములో ఐక్యత సాధ్యముకాదని శ్రీ రఘురామయ్య స్పష్టం చేశారు.

ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పర్యటనను పూర్తిచేసుకొని శ్రీ సంజీవయ్య, రఘురామయ్యగారలు నిన్న సాయంత్రానికి కరీంనగర్ పట్టణము చేరుకున్నారు. నగరప్రాంగణములో అనంతాన్యాక్రమణానికి దివిటీలతో కాగడాలతో తప్పెట్లతో, డబ్బులతో, మేళతాళాలతో అఖండమైన స్వాగతము ఇచ్చింది. వాయుకులము ప్రత్యేకముగా తయారుచేయబడి అందముగా అలంకరించబడిన రథంపై ఆ మంత్రులు గావించి పురవీధులగుండా ఊరేగించారు. దారిపొడుగునా జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. ఊరేగింపులో కనీసము పదివేలమంది ప్రజలైనా పాల్గొన్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఊరేగింపు అనంతరము బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. నిజామాబాద్‌లోవలె ఇక్కడకూడా వేదికపై కూర్చుని ఎదురుగా మాట్లాడినప్పుడు. కనుచూపుమేరవరకు జనసందోహమే. ఆబాలగోపాలము తరలివచ్చారు. రెండు గంటలపైగా జరిగిన కార్యక్రమాన్ని శ్రద్ధాసక్తులతో తిలకించారు. ఆలకించారు.

సభకు కరీంనగర్ జిల్లానాయకుడు ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అయిన శ్రీ చొక్కారావు అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, పార్లమెంటుసభ్యులు శ్రీ జి. రమపతిరావు నాయకులకు జిల్లా ప్రజల తరఫున స్వాగతము పలికారు. జిల్లాపరిషత్ నగర పురపాలకసంఘం, కాంగ్రెసుసంఘాలు ఇతర ప్రజాసంస్థలతరఫున నాయకులకు సన్మానపత్రాలు, పూలదండలు సమర్పించారు.

కేంద్రరక్షణ వుత్పత్తిశాఖమంత్రి శ్రీ కొత్తరఘురామయ్య మాట్లాడుతూ ఇలా అన్నారు. "మన ప్రియతమనాయకుడు, మహామహుడు శ్రీ సంజీవయ్యతో తెలంగాణా జిల్లాల్లో పర్యటించే భాగ్యము నాకు కలగడము నిజముగా నా అదృష్టముగా భావిస్తున్నాను. నెటితో మా పర్యటన రెండవ ఘట్టము అవుతుంది. శ్రీ సంజీవయ్యను నేడు అరిస్తున్నది ఒక కులముగాదు. ఒక వర్గముకాదు. అబాలగోపాలము ఆయన సందేశాన్ని వినడానికి తరలివస్తున్నారు. ఈ బ్రహ్మాండమైన సమావేశాలకు కారణము ఏమిటా అని ఆలోచించాను. శ్రీ సంజీవయ్య ప్రస్తుత పర్యటన విప్లవాత్మకమైన పద్ధతిలో జరుగుతున్నది. ప్రజలు నైరాశ్యంతులవుతున్నారు. వారిలో ఒకరకమైన ఆత్మపరీక్ష ప్రారంభమైనది. గత పది పదిహేను సంవత్సరాలుగా ప్రభుత్వము చేసిన కార్యక్రమము ఏమిటాయని వారు సమీక్ష చేసుకుంటున్నారు. నేడు వారిలో ఉదాసీనత లేదు. తమవద్ద ఓటు తీసుకొని, అధికారములోకి వచ్చిన పిమ్మట వాగ్దానము చేసినమాటలను పాటిస్తున్నారా? అని ప్రజలు ఇప్పుడు పునరాలోచన చేస్తున్నారు. ఉద్యోగాల ప్రాజక్టులు, వ్యాపారము ఇవన్నింటి విషయంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించబడుతున్నాయా అని చూస్తున్నారు. లేదా తెలివి లేటలను, ప్రజ్ఞా విశేషాలతను సమిత్తము లేకుండా బంధువులకు బావమరదులకు, మేనల్లుళ్లకు, మేనమామలకు కాలోయే అల్లుళ్లకు ఇవి పంచపము జరుగుతున్నదా అని కూడా ప్రజల విమర్శ గమనించుకుంటున్నారు. ప్రభుత్వ పరిపాలన అనేది ఎవరికి తాతలనాటి ఆస్తివలె వారసత్వముగారదు. అందువల్ల ఎవరు దీనిని తమ స్వంతి ఆస్తిగాచూస్తే ప్రజలు సహించరు, తొట్టె అంతా తింటూ ఏదో కుక్కకు వేసినట్లు ఒకచివరి ముక్క ఇతరకులాలవారికి వేస్తే దీనిని ఏమనాలి ఈ పద్ధతి మన భారత రాజ్యాంగానికి విరుద్ధము అకులములో కూడా అందరికీకాదు. కేవలంతమ వారికే రాజ్యాంగము ప్రసాదించిన సమాన అవకాశాలు అనేహక్కును మీరు తీసివేస్తున్నారయ్యా అంటే క్రమశిక్షణ అంటూ పెరిగిరింపులు ప్రారంభమవుతాయి. ఈ బెదిరింపులకు ఎవరు భయపడరు. ప్రజలలో అవేదన పెరిగింది. అవ్యక్తం అవుతూన్నది. ఇది సహించే పరిస్థితులలో లేరువారు ఈ నిస్తేజపై వుండే వారి దగ్గిర సమాన అవకాశాలు వున్నవి అనేభావము ప్రజలకు కలిగి పూర్వకమైన కృతజ్ఞత తెలిపారు. ఆయన ఇంకా ఇల్లా అన్నారు: "ఇదంతా వ్యక్తిగతముగా నాకేనాడే అహంకారము లేదు. కాంగ్రెసు మహాసంస్థపై మీకున్న ప్రగాఢమైన నిష్ఠాసాన్ని ఇది సూచిస్తుంది. భగవత్ కృప, ప్రజల అనురాగము ఇవే నేను మహోన్నతమైన కాంగ్రెసు అధ్యక్షపీఠాన్ని అధిష్ఠించడానికిగల కారణాలని నిన్నముడన్నే మనవి చేస్తున్నాను. మీ ముఖాలుచూస్తే ఏదో ఒక వికారము వుత్పాహము పుట్టిపడుతూ వున్నట్లు వున్నది. మీకు తెలుసు నాకు తెలుసు. కొన్నిసభలు వుంటాయి. వాటిలో పోణరయ్యేవాళ్లు ఎవరో కొరడాపెట్టి తీసుకొనివస్తున్నట్లుగా పోలీసులు నడిపించుకొని వెడుతున్న బయిదీనవలె కాంతివిహీనముగా వుంటారు సభికులు.

దేశానికి కాంగ్రెసు 70 ఏళ్లుగా చేస్తున్న సేవను మహామహులు ఈ సంస్థకు పారద్యము వహించి చేసిన త్యాగాలను శ్రీ సంజీవయ్య వివరించారు. గాంధీజీ మనదేశానికి స్వరాజ్యము సాధించారు. కావాలనుకొంటే ఆయన పాకిస్తాన్ తదితర దేశాలలోవలె ఈ దేశానికి నియంతకాగలిగేవారే. ఎవరూ అడ్డుచెప్పేవాళ్లుకాదు. కాని ఆయన తనకు పదవే వద్దన్నారు. ఇది ప్రజల రాజ్యమన్నారు. ఈ స్వరాజ్యాన్ని నుదురుజ్ఞముగా చేయమని ఆదేశించి తనవారసుడుగా నెహ్రూను నియమించారు. ఆ మహాత్ముని ఆదేశాన సారము దేశములోవున్న తారతమ్యాలను ఆర్థిక వ్యత్యాసాలను తొలగించేందుకు భారత్‌లో సామ్యవాద సమాజాన్ని నెలకొల్పాలని మనము నిర్ణయించుకున్నాము. అందువల్ల మనము ప్రధాని నెహ్రూ అడుగుజాడల్లో నడిచి ఈ లక్ష్య సాధనకు కృషిచేయాలి" అని కాంగ్రెసు అధ్యక్షులు ఉద్బోధించారు.

శ్రీ సంజీవయ్య తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు: "ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చొక్కారావు పీడిత ప్రజల నన్ను ఆశీర్వదించారు. నాకు శక్తి వున్నంతవరకు ప్రజలసేవచేసి ఈ గౌరవానికి పాత్రుడుగా వుండటానికి ప్రయత్నించుతానని మీకు ఇస్తున్నాను.

'ప్రధానినెహ్రూ పేదరికము అనే రావణాసురుడిపై యుద్ధముచేస్తున్న ఆవర రామచంద్రమూర్తి. మనమంతా వానరులుగా, భక్త హనుమానులుగా ఈ దరిద్రబాధ నివారణకు ఉడతాభక్తిని సేవచేయాలని శపథము తీసుకుందాము."

మధ్యవర్తిత్వానికి పాక్ అంగీకారం

జఫ్రుల్లా వెల్లడి: చైనా వైఖరికి సమర్థన

నాసింగ్ 5, మే 20:

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ అధ్యక్షుని హోదాలో శ్రీ జఫ్రుల్లాఖాన్ (పాకిస్తాన్) నిన్న నిక్కడ ఒక టెలివిజన్ గోష్ఠిలో పాల్గొంటూ కాశ్మీర్ వివాదంపై తృతీయదేశం మధ్యవర్తిత్వానికి పాకిస్తాన్ సమ్మతిస్తున్నదని చెప్పారు.

చైనాతో సరిహద్దు ఒడంబడిక చేసుకొన్నందువల్ల ఆటునుంచి దురాక్రమణ జరుగగలదని పాకిస్తాన్ భీతిచెందడంలేదన్నారు.

కాశ్మీర్ సమస్యను ప్రపంచ న్యాయస్థానం పరిష్కారానికి పెట్టడం పాకిస్తాన్‌కు ఇష్టమేనా? అని ప్రశ్నించగా భారత్‌లోకాని, పాకిస్తాన్‌లోని కాశ్మీర్ విషయంపై ప్రపంచ న్యాయస్థానం తీర్పునివ్వ నవసరంలేదని, ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రాతంగా వివిధ పక్షాలపై పడిన బాధ్యతలను ప్రపంచ న్యాయస్థానం నిర్ణయించవచ్చునని శ్రీ జఫ్రుల్లాఖాన్ అన్నారు.

భారత్‌పై చైనా దురాక్రమణ జరిపిందా లేదా అన్న విషయం ఎవరి అభిప్రాయాలు ఘట్టాలకాక వాస్తవ విషయాల ఆధారంగా, ఉభయపక్షాల వాదనలు విని నిష్పక్షపాతంగా నిర్ణయించాలని చెప్పారు.

సమష్టి రక్షణనిర్వాహకులు, వాటికి ప్రతిపదికగా కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అయూబ్‌ఖాన్ చేసిన ప్రతిపాదనను శ్రీ నెహ్రూ తోసి పుచ్చినందువల్లనే చైనాతో పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక చేసుకొన్నదని ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

చైనాముచ్చి దురాక్రమణ ప్రమాదంలేదని యేర్పడినప్పుడు "సెంటో" "సీటో"లలో పాకిస్తాన్ పులడడం దేనికని ప్రశ్నించగా ఏమైనా అవాంతరాలు వస్తే రక్షణ వుండగలదన్నారు.

ఇంకొక ప్రశ్నకు బదులు పలుకుతూ ప్రస్తుతపు యుద్ధవిరమణ శేణి ప్రతిపదికగా కాశ్మీర్ సమస్య పరిష్కారానికి పాకిస్తాన్ అంగీకరించబోదని శ్రీ జఫ్రుల్లాఖాన్ విశదపరిచారు.

భగల్‌పూర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని మరణం

పాట్నా, మే 20: నిన్నరాత్రి రైల్లో పాట్నానుండి భగల్‌పూర్‌కు వెళ్తున్న భగల్‌పూర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, డా॥ బి. ఆర్. మిశ్రా భక్తియార్‌పూర్ సమీపంలో గుండె నొప్పితో మరణించారు. వారి వయస్సు 57 సంవత్సరాలు.

వారి భౌతికదేహాన్ని నేటి ఉదయం ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో పాట్నాకు తీసుకొని వచ్చారు. వారికి భార్య, ఒక కొడుకు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

టారిఫ్ రేట్లు తగ్గింపుకు యూరప్ విపణిదేశాల వ్యతిరేకత

జెనీవా సంతనాలలో ప్రతిష్టంభన: సామరస్యానికి యత్నం

జినీవా, మే 20

కెనెడీ తలపెట్టిన సంప్రదింపుల పథకంకింద ఎగుమతి దిగుమతి సుంకాల తగ్గింపుకు సంబంధించిన సూత్రాన్ని అంగీకరించటంలో అమెరికా, బ్రిటన్, ఐరోపా ఉమ్మడి విపణి ప్రతినిధులు రాత్రి విఫలమైనట్లు అమెరికన్ ఉద్యోగి ఒకరు యీ ఉదయం ప్రకటించారు.

ఈ ప్రతిష్టంభనను పరిష్కరించటానికి ఒక రాజీ ఫార్ములా ఏదైనా అలోచించేనిమిత్తం యీ మూడుపక్షాల మంత్రులు, ఉద్యోగులు యీ సాయంత్రం తిరిగి సమావేశమవుతున్నారు.

ప్రత్యేక సమస్యలను పృథపరించటానికి సరిమతమైన మినహాయింపులతో యీ సుంకాలను (టారిఫ్‌లు) సమానంగా తగ్గించాలని అమెరికా కోరుతున్నది.

హెచ్చుసుంకాలకు తక్కువ సుంకాలకుమధ్యగల అంతరాలను దృష్టిలో ఉంచుకొని యీ కోతలు జరగాలని ఉమ్మడివిపణి వాదిస్తున్నది.

రాత్రి జరిగిన సమావేశంలో అంగీకారం కుదరకపోయినప్పటికీ కొంత అభివృద్ధి జరిగిందనీ ఇప్పుడు తాము పరస్పరం ఒకరినొకరు దక్కాగా అర్థం చేసుకొనగలుగుతున్నామనీ యూ అమెరికా ఉద్యోగి చెప్పారు.

ఇప్పుడప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న దేశాలకు ఒక విధంగా రూపొందించటానికి సహాయకరంగా జి నీ వా లో జరుగుతున్న సుంకాలను గురించిన (గాట్) చర్చలు విషయం కావటానికి యూరోపియన్ ఉమ్మడి విపణే కారణమని నాఫెన్ వార్తాసంస్థ తెలపుతున్నది.

మంగళవారంనాడు ఏర్పాటైన తుది సమావేశానికి సంకటంలో ఏదైనా కొంతసామరస్యాన్ని సాధించటంకోసం 25 దేశాలకు ప్రాతినిధ్యం గల యీ సంఘం యిప్పుడు తీవ్రంగా కృషి సాగిస్తున్నది.

తేయాకుమీద ఉన్నదేశాలలోని గట్టికలప మీద సుంకాలను రద్దుచేయటానికి మంత్రివర్గ సమావేశం ఆమోదించిందికాని యూరోపియన్ 'అరు' దేశాలు వాటిని నిరాకరించటం వల్ల బడుగు దేశాలకు తోడ్పడగల ముఖ్యమైన యితర మినహాయింపులు గూడా బుగ్గిపాలైనాయి.

పారిశ్రామికదేశాలు, డిశంబర్ 31 వాటికి ఉన్నదేశాల సరుకులు అన్నిటిమీద సుంకాలను రద్దు చేయటానికి సంకల్పించిన పథకం గూడా వీటిలో ఉంది.

బ్రిటన్ కామన్వెల్తు దేశాలు యూమొత్తం కార్యక్రమాన్ని సూత్రప్రాయంగా ఆమోదించాయి (ఫ్రాన్స్ తదనుబంధదేశాలు ఆమోదించే షరతుపై మాత్రం కార్యక్రమాన్ని బలపరుస్తానని అమెరికా తెలియజేసింది.

ఉన్నదేశాల సరుకులకు ముఖ్యంగా కాఫీకి తమ విపణులను విముక్తం చేయటంవల్ల అవరిమితమైన భారం పడుతుందని వీరు వాదిస్తున్నారు.

మనుభాయ్ షా చర్చలు

భారత అంతర్జాతీయ వ్యాపారశాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షా, యిక్కడివివిధ దేశాల మంత్రులతో పరస్పర ప్రయోజనకరమైన పద్ధతిలో వ్యాపారాన్ని విస్తరించ జేయటాన్ని గురించి నేడు తిరిగి చర్చలు జరిపారు. సుహృద్భావపూర్వకము, లాభకరము అయిన సరళిలో యీ సంభాషణలు కొనసాగుతున్నాయి.

ఇండోనీషియా అధ్యక్ష పదవి

సుకర్నోకు యావజ్జీవ పదవి

జకార్తా, మే 20: ఇండోనీషియాకు డా॥ సుకర్నో ఇక జీవితాంతం అధ్యక్షులుగా వుంటారు. నేడు వెలువడ జావాలో జాండంగులో ఆయనకు యావజ్జీవ అధ్యక్ష పట్టాభిషేకం జరిగింది.

1945 ఆగస్టు 17 నుంచి—ఇండోనీషియా స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటింపబడినదగ్గరనుంచీ—డా॥ సుకర్నో యే ఇండోనీషియా అధ్యక్షులుగా వుంటున్నారు.

ఆయన వయస్సు ఇప్పుడు 61 సంవత్సరాలు.

మొన్న శనివారంనాడే ఇండోనీషియా పార్లమెంటు శ్రీ సుకర్నో యావజ్జీవ అధ్యక్ష పదవికి తన ఆమోదాన్ని తెలియజేసింది.

యావజ్జీవం తనకు ఈ పదవిని ప్రజలు కట్టబెట్టినందుకు డా. సుకర్నో తమ ఆనందాన్ని కృతజ్ఞతను అభివ్యక్తపరిచారు. "నేను ఇంకా ఎంతకాలం బ్రతుకుతానో నాకే తెలియదు. నేను ఇంకోరోజు బ్రతకవచ్చు. నెల బ్రతకవచ్చు. సంవత్సరం బ్రతకవచ్చు లేదా పదిసంవత్సరాలు బ్రతకవచ్చు. కాని ఒక పంగతి మాత్రం నాకు స్పష్టంగా తెలుసు. ఇండోనీషియాలో విప్లవం ఇంకా పూర్తి కాలేదు. ఒకటి రెండు సంవత్సరాలలోగూడా అది పూర్తికాదు. అది పూర్తి కావడానికి విన్నో ఏళ్లు పడుతుంది. ఈ విప్లవం బహుముఖీయమైంది. రష్యా విప్లవము, అమెరికా విప్లవం వున్నాయంటే అవిపట్టి రాజకీయ విప్లవాలు. ఇండోనీషియా విప్లవం వాటికంటే గొప్పది. ఈ విప్లవం అన్నిరంగాలకు సంబంధించింది."

ఆతర్వాత డా. సుకర్నో నిన్నమజావాలో జరిగిన అల్లర్లనుగూర్చి ప్రస్తావించారు. దౌర్జన్యంతో ఇళ్లను కార్లను తగలబెట్టడంతో సుఖసౌభాగ్యాలను సాధించడం సాధ్యంకాదన్నారు. [నిన్న డా. సుకర్నో ఈ అల్లర్లను గూర్చి మాట్లాడుతూ, విప్లవ వ్యతిరేకులు ఈ అల్లర్లను కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు.

తూర్పుపశ్చిమ జావాలలో చైనీయులపై ఆగ్రహం

అనేకపటకాలలో అల్లర్లు

జకార్తా, మే 20: ఇండోనీషియా అధ్యక్షుడు డా. సుకర్నో ఎన్ని విజ్ఞప్తులుచేసినా తూర్పు పశ్చిమజావాలలో చైనీయ వ్యతిరేక సంఘర్షణలు ఇంకా ఎక్కువ పట్టణాలకు వ్యాపించాయి.

ఇప్పుడు ఈ అల్లరులు సురబాయకు, జియందూర్‌కు వ్యాపించినట్లు వార్తలు వస్తున్నాయి. జియందూర్‌లో ఇండోనీషియన్‌లు చైనావారికార్లను ఆపి వాటికి నిప్పు ముట్టించినట్లు తెలుస్తున్నది.

సురబాయలో చైనా దుకాణాలపై జనం దాడిచేసినట్లు, దాదాపు ఒకవంద దుకాణాలను నాశనంచేసినట్లు దాదాపు 2 గంటలపాటు స్వైరవిహార చేసినట్లు తెలుస్తున్నది. ఇంతలో సైన్యాలు రాగా అల్లరి ఆగిపోయిందట.

ఇక్కడ చైనావారికి చెందిన ఎన్నో కారులను జనం తగలపెట్టారు.

తూర్పు జావాకు ఈ అల్లరులు వ్యాపించడం ఇదే మొదలు.

సురబాయ ఇండోనీషియాలోని పెద్ద పట్టణాలలో రెండవ ప్రభుత్వం ఇప్పుడు ఇక్కడ కర్ఫ్యూ విధించింది.

ఇంతవరకు జరిగిన అల్లర్లలో 4 గురు చనిపోయివారని, 100 క్షతగాత్రులయినవారన్న అధికారులు చెబుతున్నారు.

అధికారులు దాదాపు 500 మంది దాకా విద్యార్థులను, ఇతరులను అరెస్టుచేశారు.

బోగోర్‌తోగూడా తిరిగి నిన్న అల్లరులు ప్రారంభమైనాయి. చైనావారి ఇళ్లను తగలపెట్టి, దుకాణాలను దోచుకొని, ప్రజల నానా భీభత్సం చేసినట్లు తెలుస్తున్నది.

విద్యాసంస్థల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులకు స్వేచ్ఛ

విద్యావిధానం లోపాలపై రాజాజీ విమర్శ

త్రివేండ్రం, మే 18: విద్యాసంస్థల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులకు దేశపాలకులు పూర్తి స్వేచ్ఛను, అధిపత్యాన్ని యివ్వాలని, ప్రధానోపాధ్యాయులు అందుకు పత్రిడి తేవాలని స్వతంత్రపార్టీ నాయకుడు, శ్రీ రాజగోపాలాచారి నేడిక్కడ సూచించారు.

విద్యా సమానాల విషయంలో ప్రభుత్వం కనీస ప్రమాణాలనువిధించి మిగతావిషయాలను ప్రధానోపాధ్యాయులకు వదిలివేయాలని అప్పుడే దేశంలో వాస్తవికమైన విద్య తలెత్తుతుందని వారు తెల్పారు.

కేరళ ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్వర్యంలో ఇవల రెండురోజులపాటు ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. అంతిమ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రాజగోపాలాచారి దేశప్రజలందరూ కొండజాతి వారని ప్రభుత్వానికి మాత్రమే తెలివితేటలు ఉన్నాయని ఉన్నతవర్గాలలో ఒక అభిప్రాయం ఉన్నదని అది శివలం అపోహేనని అన్నారు. విద్యారంగంలో మార్పులు అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని అందువల్ల నిబంధనలు, పద్ధతులను ఏర్పాటుచేసి అందరూ వాటి ప్రకారం నడుచుకోవాలని ఆశిస్తున్నదని వారు తెల్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అధికారాల సన్నటిని లాక్కొంటున్నది. రాష్ట్రప్రభుత్వం యూజమాన్యవర్గాల నుండి, యజమాన్యవర్గాలు ప్రధానోపాధ్యాయుల వద్దనుండి అధికారాలను తీసుకుంటున్నాయని రాజాజీ అన్నారు. నిజంగా అధికారం బాధ్యత యావత్తు ప్రధానోపాధ్యాయులకే అప్పగించాలని వారన్నారు.

ప్రధానోపాధ్యాయులు దేశంలోని అతిముఖ్యమైన పౌరులని దేశంలో కొత్త జాతీయవాతావరణం వీరుడాలని కోరుకొంటే వారికి బాలబాలికలను తీర్చిదిద్దటంలో సంపూర్ణ స్వేచ్ఛాధికారాలు ఇవ్వటంతో చూడడం అవసరమని వారు తెల్పారు.

ప్రస్తుత విద్యావిధానాల్లో దొంగులున్నాయని వారన్నారు. పాఠశాలకు వెళ్లని సాంకేతికులు విద్యాభ్యాసం చేసివచ్చినవారికంటే ఎక్కువ జ్ఞానాన్ని కలిగియున్నారని అందుకు కారణం పాఠశాలల్లో విషయాలకుబదులు సంకేతాలపై దృష్టిని కేంద్రీకరించివుంచటమేనని వారు తెల్పారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవస్తువులతో స్వయంగా పరిచయం చేసుకొనే అవకాశం ఇవ్వటంలేదు. బడికి వెళ్ళని సాంకేతికుడు సంకేతాలతోగాక స్వయంగా అవస్తువులపై ప్రయోగాలు జరిపే సామర్థ్యాన్ని గడిస్తున్నాడని రాజాజీ తెల్పారు. ప్రధానోపాధ్యాయులు తమ బాధ్యతలను, ధర్మాలను గుర్తించి మెలగాలని కోరారు.

పాఠశాలల్లో విద్యార్థులకు క్రియాత్మకమైన ఎటువంటి శిక్షణ యివ్వకుండా కొన్ని సంకేతాలతో శిక్షణయిచ్చి అటుపైన ఆసంకేతాల ఆధారంగా కొంత క్రియాత్మకమైన శిక్షణను యిస్తున్నారనే ఇది పెద్ద లోపమని వాగన్నారు. విదేశాలు కూడా ఇదే పద్ధతినే అనుసరిస్తూ వుండవచ్చును. కాని అచ్చటఉన్న కొన్ని సదుపాయాలు మన దేశంలోలేవు. సంకేతాలతో యిచ్చే శిక్షణ చాలాచెడ్డది అని రాజాజీ తెల్పారు.

చైనా కరపత్రాలు

అడిస్ అబాబా, మే 19: చైనా-భారత వివాదంపై చైనా ప్రచారంచేస్తున్న కరపత్రాల ఎథియోపియా ప్రధాని కార్యాలయంలోని బల్ల సొరుగులో వారికి తెలియకుండా ఉంచబడినట్లు అధికారిత్వాన్ని వెల్లడయ్యింది. ఈ పనియెవ్వరు దర్యాప్తు చేయవలసిందిగా వారు ఆదేశించారు. ఇటువంటి కరపత్రాలు ఇతర ఉన్నతాధికారుల కార్యాలయాల్లోకూడా కన్పించాయి.

ఆఫ్రికా రాజ్యాలలోని చైనా రాయబారులు ప్రస్తుతం ఇచటికి వచ్చియున్నారు. ఆఫ్రికా విదేశాంగమంత్రుల సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులతో వారు ముచ్చటిస్తున్నారని తెలుస్తున్నది.

మాయిశరంవద్ద మురుగుకాల్వ

హైదరాబాద్, మే 19: మాయిశరం వద్ద మురుగుకాల్వ నిర్మాణానికి హైదరాబాద్ కాల్వరేషన్ తాలూకు స్థాయి సంఘం రు 18350 మంజూరుచేసింది.

రాజభవన్ వార్తలు

హైదరాబాదు, మే 18: డాక్టర్ యం. ఎస్. రావు ఉదయం రాజభవన్‌లో గవర్నరును కలుసుకున్నారు.

సాయంత్రం ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీరు హుస్సేన్ రాజ్ భవన్ విడిచి వెళ్లారు.

యు. పి. ఎన్నికల్లో కొట్లాటలు

పోలీసు బందోబస్తు

మొరాదాబాద్, మే 19: ఎన్నికల సందర్భంలో ఉపయోగించబడుతున్న ఒక ట్రక్కుకు ప్రమాదం సంభవించి ఒక వ్యక్తి మరణించినట్లు, మరి ఒకరు క్షతగాత్రులైనట్లు ఇక్కడకు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పోలింగు సమయం పూర్తి అయిన తర్వాత అమ్రోహా నియోజకవర్గంలో సంభల్ అనేచోట ఇరువర్గాల మధ్య జరిగిన సంఘర్షణలో 5 గురు క్షతగాత్రులైనారని జిల్లా మేజిస్ట్రేటు తెలియ జేసున్నారు.

అమ్రోహాలో గూడా అట్లాగే వాళ్ళర్లు ఇరువర్గాల మధ్య సంఘర్షణ జరిగింది. ఇద్దరికి కొద్దిగా దెబ్బలు తగిలాయి.

కన్నౌజ్ అనేచోట పోలింగ్ స్టేషన్లకు కాంగ్రెస్ వారికి జరిగిన సంఘర్షణలో ఒక కాంగ్రెస్‌వాని తలకు గాయమైంది.

బిజ్నోర్ అనేచోట కొంతమంది నివాదాలతో అల్లర్లు లేవదీయచూచారు. అక్కడ గట్టి పోలీసుబందోబస్తు చేయబడింది.

అమ్రోహా నియోజకవర్గంలో 50-60 శాతం ఓటర్లు ఓటువేసివుంటారని అనధికారులు లెక్కవేస్తున్నారు. మొదటి మూడు గంటల్లోనూ పోలింగు చురుగ్గా సాగింది. ఆలస్యంగా వచ్చిన కారణంచేత చాలామంది ఓటు చేయకుండానే తిరిగిపోయారు. గ్రామసీమల్లో ఓటింగు అనుకున్నదానికంటే అధికంగా వుందని ఎన్నిక ఉద్యోగులు చెబుతున్నారు.

ఒకటి రెండుచోట్ల తగాదాలు చెలరేగినందున బిజ్నోర్ పట్టణంలో 144 సెక్షన్ జారీచేయబడింది.

ఫతేపూర్ నియోజకవర్గంలో మాత్రం పోలింగు మందంగా వుంది. ఈ నియోజకవర్గంలో 40% కంటే ఎక్కువ ఓట్లుపోలైవుండవని అధికారులు లెక్కవేస్తున్నారు.

దక్షిణకాటంగా పట్టణంలో సమితిసేన ప్రవేశం

లియోపోల్డ్‌విల్లి, మే 19: అంగోలా సరిహద్దుల్లోవున్న దక్షిణ కటంగా పట్టణం "దిలోయ"లో గతరాత్రి సమితిసేనలు ప్రవేశించాయి. కాంగో కేంద్రప్రభుత్వం అధిపత్యంలోలేని పెద్దపట్టణం ఇది. ఇక్కడతప్ప అన్నిచోట్ల కాంగో ప్రభుత్వంఆధిపత్యం చెల్లుతోంది.

రాజధాని వార్తలు

నిజామాబాద్ నూలుమిల్లు

యంత్రసామగ్రి దిగుమతి ఏర్పాట్లు

హైదరాబాద్, మే 18: నిజామాబాద్‌లో రు 50 లక్షలతో నెలకొల్పబడుతున్న "వెంకట రత్నంబా టెక్‌స్టైల్స్" నూలుమిల్లులో 1964 మధ్యలో ఉత్పత్తిని ప్రారంభించేందుకు అవసరమైన ప్రయత్నాలు పూర్తిఅయ్యాయని శ్రీ ఎస్. ఆర్. వై. రామకృష్ణప్రసాద్ మొన్న ప్రకటించారు.

ఆయన తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: "రు 20 లక్షల విలువచేసే కార్డింగ్ ఇంజన్లు, రింగ్‌ఫ్రేములు, ఎలక్ట్రికల్ సామాను, దేశంలోనే తయారయిన తదితర యంత్రాలకు అర్డర్లు భారుచేయబడినవి. రు 10 లక్షల విలువచేసే, 'బ్లోరూమ్' ప్రిపరేటరీయంత్రాలకు జపాన్, ఫ్రాన్సుకంపెనీలకు అర్డర్లు ఇవ్వడమైనది. నిజామాబాద్ వెనుకబడినజిల్లా గనుక మిల్లుకు తగువైన 60 ఎకరాల స్థలాన్ని పేకరించి ఇవ్వడంద్వారానూ (ఈ స్థలం నిజామాబాద్ రైల్వేస్టేషన్‌కు రెండు మైళ్లలో నిజాంసాగర్ కాల్వగట్టున) అవసరమైన విద్యుచ్ఛక్తి నీటివసతుల సౌకర్యాలను కల్పించడంద్వారానూ ప్రభుత్వం సహాయం చేస్తున్నది. సిమెంటుకు పర్మిట్‌ను ఎక్స్‌పోర్ట్ కమిషనర్ ఈవరకే జారీచేసారు రెండునెలల్లో మిల్లు భవననిర్మాణం ప్రారంభించబడుతుంది. రు 20 లక్షలకు సాధారణ షేర్లను జారీచేసేందుకు రు 5 లక్షలకు ప్రిఫరెన్షియల్ షేర్లను జారీచేసేందుకు "కేపిటల్ ఇష్యూస్ కంట్రోలర్" అనుమతిని మంజూరుచేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలనుండి అందే సహాయముతోనూ, ప్రజలనుండి లభించే సహాయముతోనూ అనుకున్నదానికంటే ముందుగనే మిల్లులో ఉత్పత్తి ప్రారంభించబడవచ్చు.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, మే 19: భవనాలు రహదార్లమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడుఖమ్మం వెళ్లారు. కొప్పూరుసిద్ధాంతము, బ్రహ్మనపల్లం, యానాల, ఆలమూరు, జాకినాడ, భద్రాచలేశ్వరం సందర్శించి విజయవాడ. కోదాడులమీదుగా 23న తిరిగివస్తారు.

ధర్మాదాయాలమంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి మే 26న వేములవాడవెళ్లి సాహిత్య సమ్మేళనములో పాల్గొని

రాజకీయ సమైక్యత; కామరాజ్ ఉద్బోధ

హిందీ విషయంలో రాజాజీ వైఖరిపై ఖండన

తిరువణ్ణామలై, మే 19: దేశ ఆర్థిక సౌభాగ్యానికి రాజకీయ సమైక్యత అవసరమని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నేడిచట ఒక బహిరంగసభలో మాట్లాడుతూ వెల్లడిచేశారు. తిరువణ్ణామలై శాసనసభ నియోజకవర్గంలో వారి మూడురోజుల పర్యటన నేటితో ముగిసింది.

దేశాన్ని ఇక ఏ విషయమైనకూడా చీలికలు చేయటానికి అవకాశం ఇవ్వరాదని వారన్నారు. దురదృష్టవశాత్తు మద్రాసు రాష్ట్రంలో జాతి, భాష, ప్రాంతీయ మాటలతో యువకుల మనస్సులను విషపూరితంచేయ తలపెట్టిన వర్గ మొకటి ఉన్నదని వారు తెల్పారు. దేశ సమైక్యతకు వేటుతెచ్చే యిటువంటి విభజన శక్తులను ప్రజలు తునుమాడాలని వారు కోరారు.

మంత్రులు ఎన్నిక ప్రచారోద్యమాల్లో పాల్గొనటం మంచిదేనని వారు సమర్థించారు.

అధికార భాషాబిల్లు విషయంలో ప్రతికూల పక్షాలు చేపించిన ధోరణిని వారు ఖండించారు.

ఈ బిల్లు 1965 తర్వాత ఇంగ్లీష్ కొనసాగుతుందని దక్షిణాది వారికి అభయ హస్తం యిస్తున్నదని వారన్నారు. రాజాజీ గత చరిత్రను విస్మరించి చరిత్రను మార్చటానికి ప్రయత్నిస్తున్నారని తమిళనాడులో మొదట హిందీని ప్రవేశపెట్టినది రాజాజీయే అని వారు తెల్పారు.

ఓట్లకున్న బలిమి

తిరువణ్ణామలై, మే 20: అధికార భాషాబిల్లును గురించి రాజకీయపక్షాలు చేస్తున్న ఆందోళన గురించి ప్రస్తావిస్తూ విన్న మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీ కామరాజ్ ప్రజాస్వామికరాజ్యంలో ప్రత్యక్ష కర్యమకాని ఆందోళనకుకాని స్థానంలేదని తెల్పారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ సమస్యను ఆధారంచేసుకుని ఎక్కువ వోట్లు తెచ్చుకోవటమే ఉత్తమ విధానమని వారన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ విషయాన్ని సాధించాలన్నా వోటు ఉత్తమసాధనంగా నిలబడుతుందని వారన్నారు.

రాజకోటలో రాజాజీకి వ్యతిరేక ప్రదర్శన

రాజకోట, మే 20: నేటి ఉదయం స్వతంత్రపార్టీ నాయకుడు, శ్రీ సి. రాజగోపాలాచారి ఇచటికి రావటంతోనే సుమారు 40 మంది నల్లజండాలతో ప్రదర్శన జరిపారు.

రాజాజీ అమెరికా అనుకూల, హిందీ వ్యతిరేక, ఇంగ్లీష్ అనుకూల విధానాలను విరసించటానికి సౌరాష్ట్ర ఆర్య యువసంఘం ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

రాజకోట పార్లమెంటరీ నియోజకవర్గం ఉప ఎన్నికలో పోటీచేస్తున్న స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎం. ఎన్. మసానీ తరపున ప్రచారం చేయటానికి రాజాజీ ఇచటికి వచ్చారు.

సరిహద్దు తగాదాలు: చైనా మంగోలియా ఒప్పందం

హాంకాంగ్, మే 20 చైనా-మంగోలియాల సరిహద్దుల సర్వే వ్యవహారాలలో వచ్చిన తగాదాలు ఇప్పుడు పరిష్కారమైనాయి. ఈ ఆ విషయాలపై ఇరుదేశాలకు ఒప్పందం కుదిరింది.

ప్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ గ్రీసులో పర్యటనకుగాను ఏథెన్సుకు రాగానే పురవీధులలో ఆయనకు గ్రీసు ప్రజలు అఖండస్వాగత మిచ్చారు. కారులో నిలబడివున్న డి గాల్ ప్రక్కన కూర్చున వున్నది గ్రీసురాజుపాల్. —యు. పి. ఐ.

ఉన్నత ప్రమాణంలో బాలసాహిత్యం

విరివిగా రావాలని ఉపరాష్ట్రపతి ఉద్ఘాటన: రచయితలకు కొన్ని సలహాలు

మదరాసు, మే 20:

భారతీయ భాషలు వేటిలోను తగినంత బాలసాహిత్యం లేనే లేదనీ, ఆ ఉన్నది ఉన్నతప్రమాణంలో ఉండటం అరుదనీ ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్, రాత్రి రాజాజీ హాలులో ఏర్పాటుచేయబడిన మూడవ బాలసాహిత్య మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ పేర్కొన్నారు.

'ఈ రకమైన సాహిత్యం వాఙ్మయ వదిగా ఉండటంమాత్రమే గాకుండా పెద్దమొత్తంలో గూడా మనకు అవసరం' అన్నారు.

"రచయిత, తాను సాగించేరచన తనకు స్వయంగా కొంతవరకు హర్షాతిరేకంతో గుర్తు కలిగించేదిగా ఉన్నప్పుడే పిల్లలకు ఉపయుక్తమైన సాహిత్యాన్ని సృష్టించగలగుతాడు" అన్నారు. డా. జకీర్ హుస్సేన్, కొన్ని సంవత్సరాలక్రిందట కొన్ని పిల్లల కథలు స్వయంగా రచించి ఉన్నారు.

"రచయిత తనకు తాను విధేయుడై ఉండటం ముందుఅవసరం. మరలో బిగించినట్లుండే పదజాలంతో అసంగతమైన అభిప్రాయాలను వ్యక్తం చేయగూడదు. పెద్ద ఆడంబరంతో నేటి బోధనీతిచేయటానికి యత్నించటంగూడా అంత ఉచితమైన పనికాదు.

స్వయం సమగ్రంగాఉండే కథలే పిల్లలకు ఎక్కువ యిష్టము. ఊరికే అనవ్యాం పెంచుకల పోకుండ మాటిగా చెప్పినప్పుడే కథ వారికి నచ్చుతుంది అని ఉపరాష్ట్రపతి సలహా యిచ్చారు.

సమితి మహిళాసభ నిమిత్తం హెరాల్డ్ కొర్లాండస్ సంపాదకత్వంతో తయారుచేయబడిన కథల సంపుటి పిల్లలకు విస్తృతమవిభిన్న ము అయిన సంస్కృతులయొక్క ఏకీభావాన్ని పరిచయం చేయటానికి తోడ్పడుతుందని ఆయన తెలిపారు.

అమెరికాలోమాదిరి పాఠశాలలు, ప్రచురణ కర్తలు, పిల్లలకు పుస్తకాల క్లబ్బులను (బుక్ క్లబ్బులు) నెలకొల్పాలని మరోసారి చెప్పారు.

ఈ సందర్భంలో ఉపరాష్ట్రపతి, బాలసాహిత్య రచయితల సంఘం సమర్పించిన గౌరవ పత్రాలను, యిద్దరు తమిళ రచయితలకు బహూకరించారు.

శ్రీయుతులు టి. ఎన్. అంబుజమ్మాల్, ప్రారంభంలో ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్ యీ ఉదయం గిండీలోని పారిశ్రామికవాడను సందర్శించినప్పుడు ఆలాంటివాడలు దేశంలో ఇంకా అనేకం ఎరడాలన్న ఆకాంక్షను వ్యక్తంచేశారు.

గత రెండేళ్లలోను యీ పారిశ్రామికవాడ బాగా అభివృద్ధి చెందిందనీ ప్రభుత్వ విభాగాల నందనే ఇతర పరిశ్రమలు బయలుదేరగలవు కాబట్టి అవి ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయనీ ఆయన చెప్పారు.

ప్రభుత్వ గాజు శిక్షణకేంద్రంచే తయారు చేయబడిన ఒక గాజునౌక నమూనాను ఆర్థిక మంత్రి భక్తవత్సలం లైబ్రరీ హాలువద్ద ఉపరాష్ట్రపతికి బహూకరించారు.

ఉపరాష్ట్రపతి యీ సాయంత్రం రాజా అన్నామలైమన సంపద్గల సంగీత విద్యాలయాన్ని సందర్శించారు.

విద్యాలయం డైరెక్టర్ ఆచార్య పి. సాంబమూర్తి ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పి, కొన్ని కోత్తరకాల జంత్రాలమీద ప్రదర్శనలిచ్చారు.

ఈ సందర్భంలో ఉపరాష్ట్రపతికి ఒక తంబురా బహూకరించబడ్డది.

ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్ యీ సాయంత్రం ఎగ్మూర్‌లోని బుహారీ రీగల్ గార్డెన్స్‌వద్ద ఏర్పాటు చేయబడిన విందుకు హాజరైనారు.

శ్రీ ఎ. ఎం. వి. బుహారీ, ఉపరాష్ట్రపతికి స్వాగతలచెప్పి విందుకు ఆహ్వానించబడిన పలువురు పురప్రముఖులను పరిచయం చేశారు.

డా. జకీర్‌హుస్సేన్ చాలామందితో కరచాలనం చేసి గోష్ఠి జరిపారు.

వచ్చేఏటికి కృష్ణానదిపై రెండవ రైలువంతెన పూర్తి

ఉపమంత్రి రామస్వామి ప్రకటన: మద్రాసు-కలకత్తా జంట రైలుమార్గం శీఘ్రంగా అమలు

కోయంబత్తూరు, మే 20: కృష్ణానదిమీద రెండవ రైలువంతెన నిర్మాణం వచ్చే సంవత్సరం మధ్యలో పూర్తి కాగలదనీ మహానదిమీద వంతెన నిర్మాణం కూడా కొనసాగుతున్నదనీ రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు ఇక్కడ తెలియజేశారు.

ఈరెండు వంతెనలతోపాటుగోదావరినదిపై మరొక వంతెన నిర్మిస్తే మద్రాసునుంచి కలకత్తావరకూ జంటరైలుమార్గం వేసే కార్యక్రమం శీఘ్రగతిని అమలు కాగలదనికూడా ఆయన చెప్పారు.

కోయంబత్తూరు పారిశ్రామిక కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ జి. డి. నాయుడుతమ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భంలో ఉపమంత్రి ఈ వివరాలు తెల్పారు.

మద్రాసు-కలకత్తా నగరాల మధ్య గల 1080 మైళ్ళ మార్గంలో 400 మైళ్ళ పొడవున జంట రైలుమార్గం వెయ్యటం పూర్తి అయిందనీ, మిగతా 680 మైళ్ళలో చాలభాగం తృతీయ పంచవర్ష ప్రణాళికలంతానికి పూర్తి గావలదని శ్రీ రామస్వామి వెల్లడించారు.

దక్షిణదేశానికి బొగ్గురవాణా సంగతి ప్రస్తావించి విజయవాడద్వారా రవాణా ఇబ్బంది తొలగే వరకూ, బెంగాల్‌నుంచి వచ్చే బొగ్గును నున్మాడ్, రాయచూర్, గుంతకల్లు, రేణిగుంట ఆర్కోణముల మీదుగా చేరవేసేందుకు రైల్వేలు పథకాలు తయారు చేశాయని ఆయన తెల్పారు. ఈ ఆర్కోణం నుంచి విజయవాడ—గూడూరు సెక్షన్‌లో జంట రైలుమార్గం వేయట పూర్తి అవుతుందన్నారు.

ఉత్తర దేశంనుంచి బొగ్గు రవాణా సమస్యను పరిష్కరించేందుకు దక్షిణ రైలే లో, కనీసం మద్రాసుకు దక్షిణ పాంతంలో డీసెల్ ఇంజన్లు గల బళ్ళు ప్రవేశపెట్టే విషయం రైల్వేలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయని శ్రీ రామస్వామి వెల్లడించారు. జోలార్‌పేట—రోడ్ సెక్షన్‌లో జంట రైలుమార్గం వేస్తున్నారనీ, కావేరీనదిమీద ప్రస్తుతంఉన్న వంతెన మీదనే రెండవ రైలుమార్గం వెయ్యడానికి లేనంతబాగా ఉన్నందువల్ల మరొక వంతెన నిర్మించవలసిన ఆవశ్యకత లేదని భావిస్తున్నారనీ చెప్పారు.

వారణాశివద్దగల రైలు ఇంజన్ల ఫ్యాక్టరీ 1965-66 నాటికి 150 డీసెల్ ఇంజన్లు తయారు చేస్తుందనీ, సాలుసరి250 ఇంజన్లు తయారుచేసేందుకు వీలుగా ఈ ఫ్యాక్టరీని వృద్ధిపరచటం జరుగుతుందనీ ఉపమంత్రి నిశదంచేశారు. పేరొకవంక చిత్తరంజన్ ఫ్యాక్టరీలో విద్యుత్‌తో నడిచే ఇంజన్లు తయారుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారనీ, తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి ఈ ఫ్యాక్టరీ 72 ఇంజన్లు తయారు చేయగలదనీ చెప్పారు.

705 రైల్వే గేట్లవద్ద సిబ్బందిని ఉంచడానికి అయ్యే ఖర్చును చౌకగంగా భరించాలంటూ రైల్వేశాఖచేసిన సూచనను ఇంతవరకూ ఐదు రాష్ట్రాలు అంగీకరించాయని ఆయన ప్రకటించారు.

యు. పి. విధాన్ సభ ఉపఎన్నికలు

రెండుచోట్ల కాంగ్రెస్ విజయం

లక్నో, మే 20 యు. పి. విధానసభకు రోభా నియోజకవర్గం. సువర్తండా నియోజకవర్గాలలో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ విజయాన్ని సాధించింది.

రోభా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వాసిఖాన్, జనసంఘం అభ్యర్థి శ్రీ సత్యనారాయణ్ అగర్వాల్‌పై 8631 ఓట్లతేడాతో ఓడించారు. 1962 ఎన్నికలో శ్రీ వాసీఖాన్ ఈ నియోజకవర్గంలోనే జనసంఘం చేతుల్లో ఓడిపోయారు.

సువర్తండా నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవాబ్‌జాదా సయీద్ జుల్ఫికర్ అలీ ఖాన్‌తో పోటీచేసిన ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థులకు డిపాజిట్లుగూడా దక్కలేదు.

నీగ్రోలకు శిక్షలు: సుప్రీంకోర్టులో రద్దు

వాషింగ్టన్, మే 20: అమెరికా దక్షిణ రాష్ట్రాలలో జాతివివక్షకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపినవారికి క్రిందికోర్టు విధించిన శిక్షలను అమెరికా సుప్రీంకోర్టు రద్దుచేసింది.

జూన్ 2న ఢిల్లీలో మద్రాసులో హిందీ ప్రతిఘటనోద్యమ సభ

రాజాజీసన్నాహం పలువురికి ఆహ్వానాలు

అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం ప్రత్యక్షచర్య! పూనుకోమని హామీ

మదాసు, మే 20

జూన్ మొదటివారంలో ఇచట 'హిందీ నిరోధక' సమావేశాన్ని జరిపించటానికి రాజాజీ పూనుకున్నారు.

హిందీని వ్యతిరేకిస్తున్న వ్యక్తులకు వర్గాలకు ఆహ్వానాలను పంపించినట్టు తెలుస్తున్నది. ఇంగ్లీషుభాషకు కేంద్ర, అంతర్రాష్ట్ర వ్యవహారాలను నడిపేవూర్ అధికార భాష హోదాను తేవటానికి సముచిత కార్యాచరణ పథకాన్ని రూపొందించటం ఈ సమావేశం యొక్క లక్ష్యమని తెలుస్తున్నది.

శ్రీ అన్నాదొరై రాజాజీ ఆహ్వానాన్ని అంగీకరించినట్టు తెలుస్తున్నది. ఈ విషయంలో రాజాజీ అడుగుజాడల్లో నడుస్తామన్నారు. రాజాజీ దక్షిణ జిల్లాలను పర్యటించినప్పుడు డి, ఎం. కె. విభాగాలు వారిని ఎంతో ప్రస్తుతించి వున్నాయి కావున ఈ విషయం ఇచటి రాజకీయ పరిశీలకులకు ఎంత మాత్రం ఆశ్చర్యాన్ని కలిగి చేలేదు.

ఇటీవలఉపన్నికల్లో స్వతంత్రపార్టీ కివ్యతిరేక ధోరణిని ప్రదర్శించిన ద్రవిడకజగం నాయకుడు శ్రీ పెరియార్‌కు కూడా ఆహ్వానం అందింది. కనీసం హిందీ సమస్యతో వారిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని రాజాజీ ఆశిస్తున్నట్టు స్పష్టమౌతున్నది. ఇంకా పెక్కుమంది ప్రముఖులకు కూడా ఆహ్వానాలు అందాయికాని తమిళ జాతీయపక్షం నాయకుడు శ్రీ సంపత్‌కు ఆహ్వానం అందలేదు ఈ విషయమై వివరణ తెలియజేస్తూ తనకు ఆహ్వానం పంపాలని కోరుతూ శ్రీ సంపత్ ప్రకటన చేశారు.

సభకు సమర్పించనున్న కార్యాచరణ పథకం క్రింద పౌర ప్రతిఘటనోద్యమాన్ని లేదీయనున్నారు. తొలిదశల్లో పౌర సంఘాలు హిందీ వ్యతిరేక తీర్మానాలను చేస్తాయి. హిందీకి వ్యతిరేకంగా భారీ ఎత్తున ప్రచారం జరపటం హిందీని ప్రతిఘటించి తమ ఉద్దేశాలను అధికారులకు తెలియ జేయవలసిందిగా ప్రజలకు పిలుపు నివ్వటం కూడా ఈ ఉద్యమంలోని భాగాలుగా ఉంటాయి. ప్రదర్శనను కూడా ఏర్పాటు చేస్తారని అనుకుంటున్నారు.

అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం ప్రత్యక్ష చర్యను తీసుకునేదీ లేదని రాజాజీ స్పష్టం చేశారు. ఈ విషయంలో డి. ఎం. కె. కూడా రాజాజీతో పూర్తిగా ఏకీభవిస్తున్నది.

(ఐ. పి. ఐ.)

చైనా భారత-సరిహద్దుతగాదాపై సిరిమావోకు సుబంద్రియో లేఖ

జకార్తా, మే 20:

ఇండోనేషియా విదేశాంగమంత్రి డా॥ సుబంద్రియో, చైనా భారత సరిహద్దు వివాదంపై సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకేకు ఒక లేఖ వ్రాసినట్లు అంటారా వార్తాసంస్థ నేడొక ప్రకటన చేసింది.

జకార్తాలోని సింహళ రాయబారి ద్వారా యీ లేఖ పంపబడ్డది. సింహళ రాయబారి తమ ప్రభుత్వంతో సంప్రదించుట కోసం యీ ఉదయం కొలంబోకు బయలుదేరి వెళ్లారు.

498 మంది భారత యుద్ధఖైదీల విడుదల

న్యూఢిల్లీ మే 20 చైనీయులు 498 మంది భారత యుద్ధఖైదీలను, నేఫాలో కామెంగ్ డివిజన్‌లోని బూమ్లాపద్ద భారత రెడ్‌క్రాస్‌కు నేడు అప్పగించారు. వీరిలో అస్వస్థులు క్షతగాత్రులు అరుగురు ఉన్నారు.

ఈ జట్టులో సైనికాధికారులుగాని, జె. సి. ఓలుగాని ఎవరూలేరు. పంజాబ్ రెజిమెంటు రాజ్‌పుట్ రెజిమెంటు, గూర్ఖా రైఫిల్స్, గ్రెనేడియర్లు గర్వాల్ రైఫిల్స్ మహార్ రెజిమెంటు ఆర్మీలరీ, ఇంజనీర్లు వయోనీర్లు యీ దుల్లో ఉన్నారు.

ఇతర హోదాలకు చెందిన మరో నలుగురిని గూడా చైనీయులు అప్పగించారు. వీరిలో యిద్దరు క్షతగాత్రులున్నారు. ఈ నలుగురూ అస్సాం రైఫిల్స్‌కు చెందినవారు.

మే 25 న మరో 382 మంది విడుదల

పెకింగ్, మే 20 మే 25 న మరో 382 మంది భారత యుద్ధఖైదీలను విడుదల చేయనున్నట్లు సనచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది. బాంగ్ కనుకు ఉత్తరానగల టిబెట్ ప్రాంతంలో విడిచి పెడతారు.

మే 25 న 10 గంటలకు (పెకింగ్ కాలమానం) రెడ్‌క్రాస్ గుర్తుగల ఉడుపులు ధరించిన సిబ్బందిని చైనా ఉదహరించిన స్థలానికి పంపి యీ భారత్ ఖైదీలను తీసుకొని పోవలసిందిగా చైనా రెడ్‌క్రాస్, భారత రెడ్‌క్రాస్‌కు ఒక కేబుల్ పంపింది.

జినీవా సంప్రదాయాలకంటె బాగా చూస్తున్నారట

పాట్నా, మే 20: భారత యుద్ధఖైదీలను జినీవా సంప్రదాయాలలో ఉదహరించిన దానికంటె ఉత్తమ పద్ధతిలో చూచామని చైనా ప్రభుత్వం తెలియజేసింది.

మార్చి 29 నాటి భారత లేఖలో పేర్కొన్నవిధంగా భారత ఖైదీలను జినీవా సంప్రదాయాల ప్రకారం చూడటం లేదనటం సరికాదు చైనాప్రభుత్వం పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి అందజేసిన లేఖలో తెలిపింది.

యుద్ధఖైదీల విషయంలో, చైనా రెడ్‌క్రాస్, భారత రెడ్‌క్రాస్‌తో మొదటినుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే ఉన్నదనీ, భారత రెడ్‌క్రాస్ ప్రస్తావించిన కోర్కెలను సంతృప్తి పరచటానికి శక్తికొలదీ అది కృషి చేసిందనీ యీ లేఖ సూచించింది.

యు. పి. విధాన్ సభ ఉపఎన్నికలు

రెండుచోట్ల కాంగ్రెస్ విజయం

లక్నో, మే 20 యు. పి. విధానసభకు రోభా నియోజకవర్గం. సువర్తండా నియోజకవర్గాలలో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ విజయాన్ని సాధించింది.

రోభా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వాసిఖాన్, జనసంఘం అభ్యర్థి శ్రీ సత్యనారాయణ్ అగర్వాల్‌పై 8631 ఓట్లతేడాతో ఓడించారు. 1962 ఎన్నికలో శ్రీ వాసీఖాన్ ఈ నియోజకవర్గంలోనే జనసంఘం చేతుల్లో ఓడిపోయారు.

సువర్తండా నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవాబ్‌జాదా సయీద్ జుల్ఫికర్ అలీ ఖాన్‌తో పోటీచేసిన ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థులకు డిపాజిట్లుగూడా దక్కలేదు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad: 42703

జయలక్ష్మి యాత్రా స్పెషల్, రాజమండ్రి
(స్థాపితం: 1937)
సంపూర్ణ ఉత్తర దేశయాత్ర,
బదరీ - కాశ్మీరు సహా
టూరిస్టు తేరేజి స్పెషల్ ప్రోగ్రాం
17-6-1963 తేదిని బయలుదేరును.
కాశీ - బదరీ - కాశ్మీరు - గోకర్ణం - తిరుపతి
వగైరా 45 క్షేత్రములు, 52 రోజులు
3 వ తరగతి టిక్కెట్టు 2 వేళల భోజనం
కాశ్మీరు బస్సుచార్జీలతో సహా రు. 300/- మాత్రం
పూర్తి వివరములకు:
T. యల్. యన్. శాస్త్రి, సీతంపేట, రాజమండ్రి.
SWASTIK

7వవారం!
అన్నపూర్ణా వారి
ఒదుగుకున్న అమ్మాయిలు
నిర్మాత ఓమధుసూదనరావు
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
సంగీతం రాజేశ్వరరావు
శ్రీ సారథి స్టుడియోస్ హైదరాబాద్
నవయుగ విడుదల
పెండిటెర నవల. రచన: అరుద్ర. వెల ఒక రూపాయి. పోస్టేజి: 20 న.పై. ప్రతులకు: మధు బుక్సు, విజయవాడ-1



12 ఏళ్లలో 100 రూపాయలు రూ.175 అవుతుంది

జాతీయ రక్షణ సర్టిఫికేట్లలో పెట్టుబడి పెట్టండి... 12 ఏళ్లలో వాటిమీద 75% వడ్డీ (పన్నులు లేకుండా) వస్తుంది. 5, 10, 50, 100, 500, 1000, 5000 రూపాయల మొత్తములలో జాతీయ రక్షణ సర్టిఫికేట్లు సేవింగ్స్ బ్యాంకు వ్యాపారముచేసే ఏ పోస్టాఫీసులోనైనా దొరకుతవి.

జాతీయ రక్షణ సర్టిఫికేట్లు కొన్న తర్వాత ఒక సంవత్సరము గడిచినమీదట ఎప్పుడైనా వాటిని మార్చి ఈ క్రింది విధముగా డబ్బు తిరిగి పొందవచ్చును.

రూ. 100 సర్టిఫికేటుమీద

		రూ.			రూ.
1 సంవత్సరం తర్వాత	—	100	7 సంవత్సరాల తర్వాత	—	133
2 ,,	—	104	8 ,,	—	140
3 ,,	—	109	9 ,,	—	148
4 ,,	—	114	10 ,,	—	156
5 ,,	—	120	11 ,,	—	165
6 ,,	—	126	12 ,,	—	175

దేశానికి సాయపడండి
జాతీయ రక్షణ సర్టిఫికేట్లను కొనండి
బ్రూక్ బాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ప్రకటన
IWTBB 453